జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

SNEHA MACS LTD
Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువకు, పెళ్ళికోసం కానుకగా మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్ : 9133312134

సంపుటి 16 సంచిక 135 విశాఖపట్నం ఆదివారం 07 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00

## నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో..
# టిడిపి - వైసిపిల అంతుచిక్కని వ్యూహం!



విజయవాడ : ఏపీ ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారుతోంది. వైసీపీలో సీట్ల మార్పిడి జగడాలు, జంజాటాన్ని క్యాష్ చేసుకోవటానికి టీడీపీ అధినేత చంద్రబాబు ఆరాటపడిపోతున్నారనే ప్రచారం పరవళ్ళు తొక్కుతోంది. మీరు గెలవరు అని వైసీపీ సాగనంపుతుంటే.. వారినే తమ పార్టీలో చేర్చుకుని చంద్రబాబు ఏమి సాధిస్తారనేది పసుపు కోటలో మిలియన్ డాలర్ల ప్రశ్నం. ఇదేం వ్యూహం అంతు బట్టటం లేదని పసుపు సేన సైతం గుంపు చింపులు పడుతోంది. ప్రధానంగా ప్రకాశం, నెల్లూరు జిల్లాలో వైసీపీ తిరస్కృత నేతలతో తమ ముఖ్య నేతల్ని టచ్ లోకి దించారని మీడియా కథలు తెరమీదకు వచ్చాయి. కనిగిరిలో శుక్రవారం రా కదలి రా సభలో.. చంద్రబాబు వ్యాఖ్యలు ఆసక్తిని రగిల్చాయి. అంతే టీడీపీలో కొత్త లెక్కలు తెర మీదకు వచ్చాయి.

**వైసీపీలో అలకల పర్వం**

ప్రకాశం, నెల్లూరు జిల్లాలో వైసీపీ సీట్ల మార్పు కొత్త సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. వైసీపీలో సీట్లు రాని నేతలు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డికి సీటు ఇవ్వటం లేదని ప్రచారం సాగుతోంది. మాగుంట పార్టీ మారుతున్నారనే ప్రచారాన్ని ఇప్పటికే ఆయన ఖండించారు. బాలినేనికి ఒంగోలు సీటు ఖాయమని చెబుతున్నా.. ఇంకా అధికారికంగా ఖరారు కాలేదనే చర్చ వినిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఒంగోలు లోక్‌సభ స్థానానికి దర్శి ఎమ్మెల్యే వేణుగోపాల్ పేరును వైసీపీ పరిశీలిస్తున్నట్టు సమాచారంతో బాలినేని శ్రీనివాస్ ఉలిక్కిపడినట్టు ప్రచారం. ఒంగోలు అసెంబ్లీకి శిద్దా రాఘవరావు కుమారుడిని పోటీచేయించాలని అధినేత జగన్ సూచన. . కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి సీటు వ్యవహారం పైన స్పష్టత రాలేదు. తాజాగా బాలినేని-, మాగుంటతో జగన్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఎన్నికల సీట్లు, భవిష్యత్తు కార్యాచరణ పైన చర్చలు జరిపారు.. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబులతో శుక్రవారం జగన్ విడివిడిగా భేటీ అయ్యారు. . దర్శి టికెట్ ఇవ్వలేమని, ఒంగోలు లోక్‌సభ, ఒంగోలు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయాలని మద్ది వేణుగోపాల్కు వివరించినట్టు తాడేపల్లి దర్బార్ సమాచారం. తనతో చెప్పకుండా ఎన్నికల్లో పోటీచేయనని ఎందుకు ప్రకటన చేశారని ఎమ్మెల్యే రాంబాబును సీఎం జగన్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. (మిగతా 2లో..)

# ఏటిపిపి రాష్ట్ర వ్యాప్త పర్యటనలు
## రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలకు శ్రీకారం ఆల్ తెలుగు ప్రజాపార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): బీసీ ని ముఖ్యమంత్రి చేయడం,అవినీతి రహిత పాలన, ప్రతీ కుటుంబాన్ని లక్షాధికారులుగా చేయాలన్న తలంపుతో ఆల్ తెలుగు ప్రజాపార్టీ తెలుగు నాట ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికే ప్రభంజనం సృష్టిస్తుండగా ఈ నెల 7 వ తేదీ నుండి ఆల్ తెలుగు ప్రజాపార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించే షెడ్యూల్ విడుదల చేశారు. ముందుగా 7 న విజయనగరం జిల్లా, శ్రీకాకుళం లో కె. ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పార్టీ ఆఫీస్ లలో పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. 8 న పొన్నూరు మండలం, చింతలపూడి లో డాక్టర్ టి. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ అనంతరం 9 న విజయవాడ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేస్తారని పార్టీ వర్గాలు తెలియజేశాయి. ఈ కార్యక్రమాలలో జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు పాల్గొంటున్నందున పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# వైసీపీకి గుడ్ బై చెప్పిన అంబటి రాయుడు..



అమరావతి: ఏపీ రాజకీయాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ నాయకులు పార్టీలు మారడం, పార్టీలకు రాజీనామాలు చేయడం జరుగుతున్నాయి. తాజాగా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వైసీపీకి గుడ్ బై చెప్పారు. అధికార పార్టీని వీడుతున్నట్లు ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి త్వరలో ప్రకటన చేస్తానంటూ తన ట్వీట్ లో వెల్లడించారు. కొంతకాలంగా జగన్ పాలనపై అంబటి రాయుడు ప్రశంసలు కురిపించారు. గతేడాది డిసెంబర్ 28న ఏపీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. అయితే, రాజకీయాలకు తాత్కాలికంగా విరామం ప్రకటిస్తున్నట్లు రాయుడు తన తాజా ట్వీట్ లో పేర్కొన్నారు. పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తానని చెప్పారు.



## రాజ్యసభకు షర్మిల..
## కర్నాటక నుంచి చాన్స్!

హైదరాబాద్ : వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి కాంగ్రెస్‌లో చేరిన వైఎస్సార్ కుమార్తె, షర్మిల కర్నాటక నుంచి రాజ్యసభలో అడుగుపెట్టనున్నారనే ప్రచారం జరుగుతోంది. తనను కర్నాటక నుంచి రాజ్యసభకు పంపుతామని, పార్టీ ప్రధాన కార్యదర్శిని చేస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారని షర్మిల సన్నిహితులతో చెప్పినట్లు సమాచారం. మరోవైపు షర్మిల మాత్రం రాజ్యసభ సభ్యత్వమా, మరేదైనా బాధ్యతనా అనేది జనవరి 8న నిర్ణయం తీసుకుంటానన్నారు.

# ట్రంప్ వల్ల ప్రజాస్వామ్యానికి ముప్పు : బైడెన్



పెన్సిల్వేనియా : అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వల్ల ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతుందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అభివర్ణించారు. ట్రంప్ మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైతే అమెరికాకు తీవ్రంగా ప్రమాదం ఉంటుందని, అందుకే ఈ ఏడాది ఎన్నికల్లో మళ్లీ అధ్యక్షుడిగా ట్రంప్‌ని ఎన్నుకోవద్దని బైడెన్ ఓటర్లను హెచ్చరించారు. 2020 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓడిపోయారు. మళ్లీ ట్రంప్‌నే అధ్యక్షుడు అవ్వాలని అతని మద్దతుదారులు 2021 జనవరి 6వ తేదీన అధ్యక్ష భవనంపై దాడి చేశారు. ఈ దాడి మూడవ వార్షికోత్సవానికి ఒకరోజు ముందు జనవరి 5 శుక్రవారం బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన శుక్రవారం పెన్సిల్వేనియాలోని బ్లూబెల్‌లోని కమ్యూనిటీ కాలేజీలో మాట్లాడుతూ.. 'ట్రంప్, అతని అనుచరులు ప్రమాదకారులు. అమెరికా ప్రజాస్వామ్యాన్ని గౌరవించే డెమోక్రాట్లు, స్వతంత్రులు, ప్రధానస్రవంతి రిపబ్లికన్లు ఈ ఎన్నికల్లో నాకు మద్దతు ఇవ్వాలి.' అని కోరారు. అలాగే ప్రజాస్వామ్యం బ్యాలెట్‌లో ఉంది. మీ స్వేచ్ఛ బ్యాలెట్‌లో ఉంది. డొనాల్డ్ ట్రంప్ ప్రచారం గతంలో ఉంది. కానీ భవిష్యత్తులో కాదు. అయితే ట్రంప్ ప్రజాస్వామ్యంపై దాడి కేవలం గతంలో కాదు.. భవిష్యత్తులో కూడా నాశనం చేసేందుకు పూనుకున్నాడు. ట్రంప్ ఓ రాక్షసుడు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే.. అతనికి వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ పోరాడాలి.' అని బైడెన్ అన్నారు. కాగా, ఈ ఏడాది నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. అయితే 2021లో ట్రంప్ మద్దతుదారులు అధ్యక్షభవనంపై దాడి చేశారు. ఈ దాడికి సంబంధించిన కేసులో ట్రంప్ అధ్యక్ష అభ్యర్థికి అనర్హుడిగా కొలరాడో సుప్రీంకోర్టు ఇటీవల తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై రిపబ్లికన్ పార్టీ అమెరికా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడంపై తుది నిర్ణయం సుప్రీంకోర్టే తీసుకునే అవకాశం ఉంది.

# రాహుల్ గాంధీ యాత్ర..
## లోగో, స్లోగన్ ఆవిష్కరణ




ఢిల్లీ: ఈ జనవరి 14 నుంచి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తరహాలో మరో యాత్ర చేపడతారని కాంగ్రెస్ ప్రకటించిన విషయం తెలిసందే. శనివారం రాహుల్ గాంధీ చేపట్టే యాత్రకు 'భారత్ జోడో న్యాయ యాత్ర'గా నామకరణం చేస్తూ కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. భారత్ జోడో యాత్ర లోగో, స్లోగన్‌ను ఖర్గే ఆవిష్కరించారు. 'భారత్ జోడో న్యాయ యాత్ర' మణిపూర్‌లోని ఇంఫాల్ నుంచి మహారాష్ట్రలోని ముంబై వరకు బస్సు యాత్రగా కొనసాగనుంది.

# ఆదిత్య ఎల్-1 ప్రయోగం గ్రాండ్ సక్సెస్..




బెంగుళూరు: సూర్యుడిపై పరిశోధనలు చేసేందుకుగానూ ఇస్రో చేపట్టిన ఆదిత్య ఎల్-1 ప్రయోగం గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఆదిత్య ఎల్-1 ఉపగ్రహం తుది కక్ష్యలోకి ప్రవేశించింది. ఈ ఆదిత్య ఎల్-1 శాటిలైట్ ఐదేళ్ల పాటు సేవలు అందించనుంది. ప్రతిష్టాత్మక ఆదిత్య ఎల్-1 ప్రయోగం సూపర్ సక్సెస్ కావడంతో ప్రధాని మోడీ ఇస్రోకు శుభాకాంక్షలు తెలిపారు.సూర్యుడిపై పరిశోధనలు చేసేందుకు తొలిసారిగా భారత్ గతేడాది సెప్టెంబర్ 2న ఆదిత్య ఎల్-1 ప్రయోగం చేపట్టింది. 127 రోజుల పాటు దాదాపు 15 లక్షల కిలో మీటర్ల ప్రయాణం చేసిన ఆదిత్య ఎల్-1 శాటిలైట్ ఇవాళ విజవంతంగా గమ్యానికి చేరుకుంది. ఇటీవల చంద్రయాన్-3 ప్రయోగంతో సూపర్ సక్సెస్ అందుకున్న ఇస్రో.. తాజాగా మరో ప్రయోగాన్ని సక్సెస్ చేసి భారత సత్తాను మరోసారి ప్రపంచ దేశాలకు చూపించింది.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA MACS
SNEHA CLUB
SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS
BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above
SPS
సంవత్సరానికి11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-*షరతులు వర్తిస్తాయి
ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు, దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## వైసీపీ నుంచి చేరికలు లేవా...?

విజయవాడ, జనవరి 6, :ఏపీలో రాజకీయాలు రోజురోజుకు మారిపోతున్నాయి. అధికారంలోకి రావాలని టిడిపి, జనసేన భావిస్తుండగా.. రెండవసారి కూడా అధికారంలోకి వచ్చి ప్రతిపక్ష పార్టీలకు గట్టి సమాధానం ఇవ్వాలని అధికార వైసిపి భావిస్తోంది. అయితే అక్కడ టిడిపికి ఓవర్గం మీడియా అండగా ఉంది. అందుకే తిరువూరు అసెంబ్లీ స్థానానికి సంబంధించి కేశినేని నాని, కేశినేని చిన్ని వర్గాల మధ్య భారీ గొడవ జరిగింది. ఇరు వర్గాలు కొట్టుకోవడంతో చాలామంది గాయపడ్డారు. అందులో ఒక పోలీస్ కూడా ఉన్నారు. యాదృచ్ఛికంగా ఈ వార్త టీడీపీ అనుకూ మీడియాలో పెద్దగా ప్రసారం కాలేదు. ప్రచురణకు కూడా నోచుకోలేదు. ఒకవేళ ఇదే ఘటన వైసీపీలో జరిగి ఉంటే ఆ మీడియా ఎలా చేసి ఉండేదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇది మాత్రవే కాదు ఆ వర్గం మీడియా ఎంత తాపత్రయపడినప్పటికీ జరగాల్సింది జరగడం లేదు.ఈసారి కూడా అధికారంలోకి రావాలని వైసిపి అధినేత జగన్ భావిస్తున్నారు. అందుకే దాదాపు 38 స్థానాలలో కొత్త వారికి లేదా ప్రస్తుతం ఉన్న వారిలోనే మార్పులు, చేర్పులు చేస్తున్నారు. అలాంటప్పుడు సహజంగానే ఇతర పార్టీలోకి నాయకులు వలస వెళుతుంటారు. ఇదే జరుగుతుందని టిడిపి, జనసేన భావించాయి. కానీ ఆ రెండు పార్టీలు భావించినట్టు వైసిపి నుంచి భారీగా చేరికలు ఉండటం లేదు. ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్, రామచంద్రయ్య, దాడి వీరభద్రరావు పక్కన పెడితే.. పెద్దపెద్ద తలకాయలు మాత్రం ఇంతవరకు అటు టిడిపిలో గాని ఇటు జనసేనలో గాని చేరిన దాఖలాలు లేవు. మరోవైపు మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కి జగన్ టికెట్ ఇవ్వకపోవడంతో.. ఆయన నేరుగా షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాలి అని నిర్ణయించుకున్నారు. అంతేతప్ప అటు జనసేన వైపుగాని.. ఇటు టిడిపి వైపు గాని ఆయన చూడలేదు.. ఇంతమంది ఎమ్మెల్యేలను మార్చుతున్నప్పటికీ వారు ఎందుకు ఇతర పార్టీలవైపు చూడడం లేదంటే..ఆంధ్రాలో తెలుగుదేశం పార్టీ, జనసేన కలసి పోటీ చేయబోతున్నాయి. సో ఇప్పటికే చాలా వరకు అసెంబ్లీ స్థానాలకు సంబంధించి ఒక అంగీకారం కుదిరింది. అయితే ఇందులోకి వైసిపి నుంచి వచ్చే వారికి పెద్దగా ప్రాధాన్యం దక్కే అవకాశం లేదు. అలాంటప్పుడు వైసీపీ నుంచి ఆ పార్టీలోకి వెళ్లిన కూడా పెద్దగా ఉపయోగం ఉండదు. సరిగ్గా దీన్ని గుర్తించే జగన్మోహన్ రెడ్డి ఎన్నికల వేళ రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. ప్రస్తుతం మార్పునకు గురైన వైసిపి నాయకులు ఇతర పార్టీల్లోకి వెళ్లే అవకాశం లేదు. అందుకే జగన్ చాలా ధైర్యంగా మార్పుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. ఇలా మార్పులు చేయకపోవడం వల్లే పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ఓడిపోయాడు. అందుగురించే తను ఓడిపోవద్దనే ఉద్దేశంతోనే జగన్మోహన్ రెడ్డి ఇలాంటి మార్పులకు శ్రీకారం చుట్టారు. సీటు తగ్గకపోయినప్పటికీ చాలామంది వైసిపి నాయకులు పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని చెప్తున్నారంటే జగన్ స్కెచ్ ఏ విధంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.. కానీ ఇదే విషయాలను రాయలేక.. అటు టిడిపిలోకి ఆశించిన స్థాయిలో వలసలు లేక.. ఆ వర్గం మీడియా పడుతున్న ఇబ్బంది అంతా ఇంతా కాదు. మరి వచ్చే రోజుల్లో ఆ వర్గం మీడియా ఎలాంటి వక్రీకరణలకు దిగుతుందో వేచి చూడాల్సి ఉంది.

## పరిటాలలకు చెక్...



అనంతపురం, జనవరి 6, :ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆలోచనలు మారాయి. రాయలసీమలో అత్యధికంగా సీట్లు సాధించాలన్న లక్ష్యంతో ఆయన తన పూర్వపు మైండ్ సెట్?ను మార్చుకుంటున్నారు. గతంలో చంద్రబాబు పార్టీని కష్టకాలంలో వదిలిపెట్టిన వారిని ఎవరినీ తిరిగీ తీసుకోబోనని చంద్రబాబు ప్రకటించారు. 2019 ఎన్నికల తర్వాత టీడీపీ అధికారంలోకి రాకపోవడంతో కొందరు పార్టీని వదిలి వెళ్లిపోయారు. అందులో వరదాపురం సూరి ఒకరు. ఆయన 2019 ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేసి ఓటమి పాలయి ఐదేళ్లు సేఫ్ గా ఉండటం కోసం భారతీయ జనతా పార్టీలో చేరిపోయారు. పార్టీని వీడి వెళ్లడంతో... దీంతో ధర్మవరం నియోజకవర్గానికి పరిటాల శ్రీరామ్ ను చంద్రబాబు పార్టీ ఇన్ ఛార్జిగా నియమించారు. రాప్తాడు నుంచి తన తల్లి సునీతమ్మ, ధర్మవరం నుంచి తాను పోటీ చేస్తానని, ఇద్దరం అసెంబ్లీలో అడుగు పెడతామని పరిటాల శ్రీరామ్ పదే పదే తన అనుచరులకు చెప్పుకుంటూ వచ్చారు. ధర్మవరంలో పరిటాల కుటుంబానికి బలమైన ఓటు బ్యాంకు ఉండటంతో ఆయననే ఇన్ ఛార్జిగా నియమించారు. దాదాపు నాలుగున్నరేళ్ల నుంచి ఆయన అక్కడే ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఒక వైపు వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై విమర్శలు చేస్తూనే మరోవైపు బీజేపీ నేత వరదాపురం సూరిపైన కూడా ఆయన విరుచుకుపడుతూ వస్తున్నారు.వరదాపురం సూరిని తిరిగి పార్టీలో చేర్చుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన పలు సందర్భాల్లో హెచ్చరికలు కూడా జారీ చేశారు. అయితే పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలను చంద్రబాబు పెద్దగా సీరియస్ గా తీసుకోలేదని భావించేటట్లే ధర్మవరంలో రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వరదాపురం సూరిని తిరిగి పార్టీలో చేర్చుకునేందుకు చంద్రబాబు సిద్ధమవుతున్నారని తెలిసింది. వరదాపురం సూరి, పరిటాల శ్రీరామ్ కలసి పనిచేస్తేనే కేతిరెడ్డిని ఓడించడం సాధ్యమవుతుందని సర్వేలు కూడా చెప్పడంతో సూరి ఎంట్రీ త్వరలోనే ఖాయమని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.విజయమ్మకు ఇబ్బందికరమే ఒకే కుటుంబానికి ఒకే... అంతేకాకుండా ఒక కుటుంబానికి ఒకే టిక్కెట్ అని చంద్రబాబు కూడా డిసైడ్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. అందులోనూ పరిటాల ఫ్యామిలీ ఒకటి అని చెబుతున్నారు. రాప్తాడు నుంచి పరిటాల సునీతను పోటీ చేయించాలని చంద్రబాబు భావిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పరిటాల శ్రీరామ్ కు నామినేట్ పదవి ఇస్తామని చెబుతున్నట్లు తెలిసింది. అయితే ఈ ప్రతిపాదనకు పరిటాల వర్గీయులు అసంతృప్తితో ఉన్నారు. ఇన్నాళ్లు పార్టీ కోసం కష్టపడిన తమను పక్కన పెట్టి ఇప్పుడు వరదాపురం సూరిని తీసుకుంటే ఎలాంటి సంకేతాలు ప్రజల్లోకి వెళతాయని ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద ధర్మవరం టీడీపీలో సూరి, శ్రీరామ్ ల మధ్య సీటు కోసం పరోక్ష యుద్ధం మొదలయిందనే చెబుతున్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో కేంద్ర మంత్రి భారతి పవార్, ఎంపీ కేశినేనినాని, ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల,జనవరి 6 ప్రజా పాలన ప్రతినిధి:ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేందుకు సమన్వ యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యేడాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుఅన్నారు ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప థకాల గురిం చి అవగాహన కల్పించేందుకు దేశంలో ని అన్ని పంచా యతీలు,నగర పంచాయతీలు, పట్ట ణాల్లో ఈ వికసిత్ భారత సంకల్ప యాత్ర నిర్వహిం చాలని కేంద్ర ప్రభు త్వం రూపొందించిందికేంద్ర మంత్రి భారతి పవార్,మహిళా స్వయం సహాయక సంఘా లకు డ్రోన్లు అందజే సేందుకు ఉద్దేశించిన “డ్రోన్ దీదీ యోజనపథకం ద్వారా మహిళలు వారి గ్రామాల్లోనే రైతులకు అద్దెకిచ్చి ఆదాయం ఆర్జించేలా కృషి చేస్తు న్నామని తెలిపిన కేంద్ర మంత్రి భారతి పవార్ మహా త్మా గాంధీ కల లు గన్న గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యం గా గ్రామ సచివా లయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపు తూ .ప్రభుత్వ పాలన ఇంటి వద్దకే తీసుకువెళ్లిన ఘనత ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వా నిది ఎమ్మెల్యేడాక్ట ర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలందరికీ మెరుగైన విద్య, వైద్యం అందించా లనే లక్ష్యంతో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆరో గ్యశ్రీ పరిధిని భీమా రూ.20 లక్షలకు పెంచడంతో పా టుఇంగ్లీష్ మీడియం విద్యా బోధన, ఉచితంగా ట్యా బులు అందజేయటం చేస్తున్నారన్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమాజంలో అట్టడుగు వర్గాలకు సైతం చేరేలా చర్యలు తీసుకోవా లని సూచించిన లోక్ సభ సభ్యులు కేశినేని నాని కేం ద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులు, యువత, పేదలు, మహిళలు అభ్యున్నతికి కృషి చే స్తుందని. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కొత్త శిఖరాలకు చేరిందన్న కేం ద్ర మంత్రి భారతి పవార్ అనంతరం కేంద్ర ఆరోగ్య శా ఖ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ గారిని ఘనంగా స త్కరించి, జ్ఞాపకను అందజేసిన ఎమ్మెల్యే మొండి తోక జగన్ మోహన్ రావు, ఎంపీ కేశినేని నాని,ఈ కా ర్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పా ల్గొన్నారు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి: కర్నాకుల డిమాండ్




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగ్గంపేట మండలం రామవరం గ్రామం సచివాలయం 1 పరిధిలో వాలంటీర్. వీఆర్వో. సెక్రెటరీ ల నిర్లక్ష్యం వల్ల పేద కుటుంబాలు ఇబ్బందులకు గురై నష్టపోతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని శనివారం నాడు జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి,మండల అధికారి వారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ డిసెంబర్ 31వ తారీఖున రంగవల్లి నగర్కు సంబంధించిన లికళ్యాణం చిన్న మరిడియ్యాలి అనే వ్యక్తి ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురై మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అతనికి రావలసిన బీమా పథకాలు గురించి అధికారులను అడగగా బీమా లేదని, ఎటువంటి రాయితీలు రావని చెప్పడం జరిగింది.ఈ అబ్బాయికి పెళ్లి అయ్యి మూడు సంవత్సరాలు గడుస్తుంది. భార్య,ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని ఆయన తెలిపారు.ఎన్నిసార్లు సచివాలయానికి, వాలంటీర్ వద్దకు వెళ్లి రేషన్ కార్డు కావాలని,బీమా పదకాలు రాయాలని చెప్పుకున్నా పట్టించుకున్న పాపన్న పోలేదని ఆయన అన్నారు.ఈ రోజున వాలంటీర్,సెక్రెటరీ ,వీఆర్వోలు సరైన పద్ధతిలో స్పందించి,పనిచేసి ఉంటే చనిపోయిన వ్యక్తికి బీమా పథకాలు రాసి ఉంటే ఆ కుటుంబం లబ్ధి పొందేదని ఆయన తెలిపారు.కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ కుటుంబం రోడ్డు పాలు అయిందని ఆయన తెలిపారు. అలాగే మరొక వ్యక్తి విషయంలో కూడా బీమా పథకాలు రాయడంలో తారుమారు చేశారని ఆయన తెలిపారు. వాళ్లకి కూడా అన్యాయం జరిగిందని ఆయన వివరించారు. లిఇలాంటి విషయాలలో నిర్లక్ష్యం వహిస్తున్న వాలంటీర్,వీఆర్వో, సెక్రెటరీ లపై చర్యలు తీసుకోని, సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లి ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు విజృంభణ జిల్లా కార్యదర్శి %ఖ%. సతీష్ ,రైతు కూలి సంఘం నాయకులు సురేష్ రంగవల్లి నగరం నాయకులు సోమరాజు దుర్గ ఓసియా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పశువుల దొడ్డిలో అహారం లేక అలమట్టిస్లున పశువులకు అహారం అందజేసిని సామాజీక వేత్త ఆర్‌కె



గుడివాడ : పశువుల దొడ్లో ఆహారం, నీరు లేక ఇబ్బంది పడుతున్న పశువులకు ఆహారం, నీరు అందజేసిన సామాజీక వేత్త డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) తన వారియర్స్ అందజేశారు. శనివారం స్థానిక బైపాస్‌రోడ్డులోని మున్సిపల్ పశువుల దొడ్డిలో ఉన్న పశువులకు అరటిపండ్లు, ఇతర అహారలు త్రాగునీరు అందజేశారు. ఈ సందర్బంగా ఆర్‌కె మాట్లాడుతూ పశువుల యజమానులు రోడ్లమీద పశువులను వదిలేయడంతో ట్రాఫిక్ అంతరాయం కలగడంతో మునిసిపాలిటీ సిబ్బంది ఆ పశువులను పశువుల దొడ్డిలో నిర్బంధించడంతో కనీస ఆహారం నీరు వసతి లేక తీవ్ర ఇబ్బంది పడటంతో అక్కడ ఉన్న స్థానికులు తమ దృష్టికి తీసుకు రావడం జరిగిందన్నారు. మన భారతదేశంలో పశువులను గోమాతగా పూజిస్తామని, అలాంటి పశువులకు ఇలాంటి పరిస్థితి రావడం చాలా దౌర్భాగ్యమన్నారు. పశువుల యజమానులు ఇప్పటికైన కళ్లు తెరచి రోడ్లమీదకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ అధికారులు వాటికి సక్రమంగా నీరు, ఆహారం అందజేసీ వాటికి సంరక్షణ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కె వారియర్స్ సభ్యులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, మట్ట జగదీష్, గంట ఆంజనేయులు, చరణ్‌తేజ్, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో.. టిడిపి - వైసిపిల అంతుచిక్కని వ్యూహం!

(మొదటి పేజీ తరువాయి)

ఒంగోలు ఎంపీతో పాటుగా పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో మార్పులు చేర్పుల పైన ఇప్పటికే తొలి విడత కసరత్తు పూర్తయింది. అక్కడ సిట్టింగ్ ల్లో మార్పులు .జరిగితే.. ప్రత్యామ్నాయం సూచించాలని జగన్ కోరినట్టు సమాచారం.

**ఇక టీడీపీ ఉబలాటం**

ఇక నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో వైసీపీ అంతర్గత అలజడిపై టీడీపీ అధినేత చంద్రబాబు. ఫోకస్ పెట్టారు. ఈ సందర్భంగా కనిగిరి సభలో చంద్రబాబు ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. తనను, పవన్ ను తిడితే టికెట్ ఇస్తానంటూ జగన్ ప్రతిపాదన చేసారని ప్రకాశం, నెల్లూరు జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలు తిరస్కరించడం ఆ నేతల సంస్కారానికి నిదర్శనం. అందుకు అభినందిస్తున్నా, మీరూ అభినందించాలంటూ కీలక వ్యాఖ్యలు చేసారు.ఎమ్మెల్యే అన్నా రాంబాబును పోటీ చేయలేని స్థితికి తీసుకువచ్చారని, . బాలినేనిని అడ్రస్‌లేకుండా చేస్తున్నారని వ్యాఖ్యానించారు. మాగుంట, మహీధరరెడ్డికి కితాబిస్తూ బాలినేని, రాంబాబుపైన చంద్రబాబు ఎలాంటి విమర్శలు చేయకపోవటంతో..ఇప్పుడు ప్రకాశం రాజకీయాల్లో కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. వైసీపీ మూడు, నాలుగుజాబితాలు వెలువడిన వెంటనే ప్రకాశం, నెల్లూరు జిల్లాలల్లోని కీలక వైసీపీ నేతలు సైకిల్ ఎక్కడం ఖాయమని, ముహుర్తం ఖరారైందని తెలుగు తమ్ముళ్లు ప్రచారం చేస్తున్నారు. ఇంతకీ ఏ నిజమో? గానీ విజయమే లక్ష్యంగా వైసీపీ అధినేత చేపట్టిన మార్పుల కత్రువుతో.. తమకే లాభమని తెలుగుదేశం తెగ ఉబలాటపడుతోందంటే.. అతిశయోక్తి కాదు.

## అంబేద్కర్ స్మృతి వనం ప్రారంభానికి అంతా సిద్ధం



విజయవాడ, జనవరి 6, : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేడ్కర్ స్మృతి వనం పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో విజయవాడ నగరం నడిబొడ్డున చేపట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతివనం పనులు తుది దశకు చేరుకున్నాయి. దాదాపు ఏడాది క్రితమే పనులు పూర్తి కావాల్సి ఉన్నా రకరకాల కారణాలతో పనుల్లో జాప్యం జరిగింది.దేశంలోనే అత్యంత ఖరీదైన అంబేడ్కర్ స్మృతి వనాన్ని ఏపీ ప్రభుత్వం విజయవాడలో ఏర్పాటు చేస్తోంది. అంచనాలకు రెట్టింపు ఖర్చుతో ప్రాజెక్టును పూర్తి చేశారు. రెండేళ్ల క్రితమే అంబేడ్కర్ స్మృతి వనం పనులు పూర్తివ కావాల్సి ఉన్నా కోవిడ్ ఆంక్షలు, నిధుల విడుదలలో జాప్యం, ఆకృతులు ఖరారు కాకపోవడం వంటి కారణాలతో తీవ్ర జాప్యం జరిగింది.గత ఏడాది ఏప్రిల్‌లో హైదరాబాద్‌లో 125అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించే సమయానికి విజయవాడ విగ్రహం పనులు ప్రారంభదశలోనే ఉన్నాయి. రెండు విగ్రహాలను ఒకే నిర్మాణ సంస్థ ఏర్పాటు చేసింది. తెలంగాణలో దాదాపు 200కోట్ల రుపాయలతో విగ్రహ నిర్మాణం, మ్యూజియం, ఇతర పనుల్ని పూర్తి చేశారు. ఏపీలో మాత్రం 125 అడుగల విగ్రహం, 80 అడుగల ఎత్తున పీఠం, కాన్ఫరెన్స్ హాల్స్, మ్యూజియం, థియేటర్లు, ల్యాండ్ స్కేపింగ్ ఇతర పనులకు దాదాపు రూ.400కోట్ల రుపాయలు ఖర్చు చేశారు.స్మృతివనంలో భాగంగా నిర్మించిన మినీ థియేటర్, మ్యుజియం పనులను పరిశీలించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు పనులు తుది దశకు చేరుకున్నాయని చెప్పారు. జనవరి 10 కల్లా అన్ని పనులు పూర్తిచేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు మొదలు పెట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.విజయవాడ నగరంలో 19 ఎకరాల విస్తరణలో అభివృద్ధి చేస్తున్న అంబేద్కర్ స్మృతివనం లోని మ్యూజియంలో ప్రదర్శించే ఛాయాచిత్రాలు మరియు కళాఖండాలు అంబేద్కర్ ఆయన చిన్నతనంలో చేసిన కృషిని మరియు దేశంలో అత్యంత గౌరవమైన నాయకుడిలా మారడానికి తన మార్గంలో అడ్డంకులను ఎలా అధిగమించారో తెలియజేసే చిత్రాలని , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని ఆడియో, వీడియోల ద్వారా తెలిపేందుకు మినీ థియేటర్ సిద్ధంగా చేసినట్టు తెలిపారు. జనవరి 10 కల్ల మిగిలిన నిర్మాణ పన్నులని పూర్తి కానున్నట్టు అధికారులు వివరించారు.దేశంలోనే మరెక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన అంబేద్కర్ స్మృతివనం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణకు అన్ని ప్రాంతాల నుంచి అంబేద్కర్ అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చే అవకాశం ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. ఈ నెల 19న జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.స్వరాజ్య మైదానంలో రెండు దశలుగా చేపట్టిన అంబేద్కర్ స్మృతివనం పనులను తొలి దశలో రూ.268.46 కోట్లతోనూ, మలి దశలో రూ.106.64 కోట్లతోనూ చేపట్టారన్నారు. సుమారుగా రూ.400 కోట్ల తో స్మృతివనాన్ని తీర్చిదిద్దినట్టు చెప్పారు.విగ్రహ నిర్మాణం కొద్ది రోజుల క్రితం పూర్తవగా దీనికి సంబంధించిన లైటింగ్, పెయింటింగ్ పనులు కొనసాగుతున్నాయని, మినీ థియేటర్, మ్యూజియం, స్కై లైటింగ్, ఫౌంటెన్లు, విగ్రహం ముందు, వెనుక భాగాల్లో ఉద్యానవనాలతో సుందరీకరణ, భవనాలు, ప్రహరీ గోడల నిర్మాణం,లిఫ్టులు, వెహికల్ పార్కింగ్, ఫుడ్ కోర్ట్ తదితర ప్రధానమైన పనులన్నీ దాదాపుగా పూర్తయిపోయాయని తెలిపారు.త్వరలో జరుగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల లక్ష్యంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. విజయవాడ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో గత ఆనవాయితీలకు భిన్నంగా ఎస్సీ, బీసీ అభ్యర్థులను లోక్‌సభ బరిలో వైసీపీ నిలుపుతుందని ప్రచారం జరుగుతోంది. మార్చి నెలాఖరులోగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకునేందుకు అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఖరారు చేసినట్టు తెలుస్తోంది.గత ఏడాది నవంబర్‌లోనే విగ్రహావిష్కరణ చేయాలని భావించినా చివరి నిమిషంలో దానిని వాయిదా వేశారు. పనులు కొలిక్కి రాకపోవడంతో పాటు జనవరిలో అయితే అధికార పార్టీకి అన్ని విధాలుగా అనువుగా ఉంటుందనే ఉద్దేశంతో వాయిదా వేసినట్టు తెలుస్తోంది.

## మామిడి రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యానశాఖ అధికారిని



నూజివీడు, జనవరి 06, ప్రజాపాలన ప్రతినిధి: ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నూజివీడు మండలం లోని బోర్వంచ, రావిచర్ల గ్రామాలలో మామిడి తోటలను ఉద్యానశాఖ అధికారిని ఆర్ హేమ పరిశీలించారు. అనంతరం ఆమె రైతులతో మాట్లాడుతూ పూతరాని మామిడి తోటల్లో లీటర్ నీటిలో మల్టీకే-10 గ్రా. లేదా ప్లానోఫిక్స్ 4.5 మీ.లీ, 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చెయ్యాలి. దీనితో పాటు లీటర్ నీటిలో బోరాన్ 2 గ్రా., లీటర్ నీటికి జింక్ 2గ్రా., పురుగుల నివారణకు 0.5 మీ.లీ. ఇమిడాక్లోఫ్రిడ్ ను లీటర్ నీటికి, 0.5 మీ.లీ. గమ్ము ను లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయ్యాలని ఉద్యనశాఖాధికారిణి హేమ తెలిపారు. ఈ మామిడి తోటల సందర్శనలో రైతులు, వి హెచ్ ఏ లు ప్రవీణ్, జయలక్ష్మి పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరాలపై విస్తృతంగా దాడులు: ఎస్ఈబి సీఐ పి.అశోక్



ప్రత్తిపాడు ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా ఎస్పీ పి.సతీష్ కుమార్ ఆదేశాల ప్రకారం ప్రత్తిపాడు ఎస్ఈబి స్టేషన్ పరిధిలో గల ప్రత్తిపాడు, కిర్లంపూడి,శంఖవరం మండలాల్లో విస్తృతంగా దాడులు చేసి వేయి లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి 120 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసికొని పలువురిని అదుపులోకి తీసికొన్నామని ఎస్ఈబి సీఐ పి.అశోక్ తెలిపారు.నాటుసారా అమ్మినా,తయారు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎస్ఈబి పోలీస్ ఇన్స్పెక్టర్ పి.సునీల్ కుమార్,ఎస్ఈబి ఇంటెలిజెన్స్ వింగ్ కాకినాడ ఇన్స్పెక్టర్ కె.గిరిధర్ మరియు సిబ్బంది,ఎస్ఈబి సబ్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ శర్వాణ్ మొబైల్స్ వారి ఎలక్ట్రానిక్స్ అండ్ ఫర్నిచర్ షోరూం ప్రారంభించిన జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. :కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 3:



స్థానిక ఎస్సీ పేట స్వామి హోటల్ ఎదురుగా శ్రీ శర్వాణ్ మొబైల్స్ వారి ఎలక్ట్రానిక్స్ అండ్ ఫర్నిచర్ నూతన షోరూం ప్రారంభించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా షోరూమ్ అధినేతలు బోండా శ్రీను, బోండా రాజేష్ మాట్లాడుతూ మా నూతన షోరూం జగ్గంపేట మెయిన్ రోడ్డు దేవీ సెంటర్ స్వామి హోటల్ ఎదురుగా ప్రారంభించామని ప్రారంభోత్సవ డిస్కౌంట్ లో భాగంగా కాంబో ప్యాక్ డిస్కౌంట్ ?160,000 విలువచేసే వస్తువులు కొనుగోలు చేస్తే 99,999 అందిస్తున్నామని ప్రతి కొనుగోలుపై గ్యారెంటీ గిఫ్ట్ కూడా అందిస్తున్నామని మా మొబైల్ వ్యాపారాన్ని ఏ విధంగా అయితే ఆదరించారో అదేవిధంగా మా ఈ నూతన ఎలక్ట్రానిక్స్ అండ్ ఫర్నిచర్ షోరూం కూడా ఆదరించి మా వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, మాజీ ఎంపీటీసీ బోండా సాయి లక్ష్మీ సత్యవతి, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, మండపాక అప్పన్న దొర, దేగల సత్తిబాబు , బద్ది సురేష్, పొట్టి శ్రీను, కోడూరి రమేష్ సింగం రామకృష్ణ,, పిలా మహేష్, రాయి సాయి, మారిశెట్టి గంగ, నాండ్ల చిరంజీవి, దార్ల నానాజీ, నాగిరెడ్డి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా శారదా మాత 171వ జయంతి



కాకినాడ ప్రజాపాలన ప్రతినిధి: సామర్లకోట మండలం పి.బి.దేవం ది.03-1-2024 బుధవారం పెదబ్రహ్మదేవం శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జగజ్జనని మాతృశ్రీలిశారదా మాత 171వ జయంతిలి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ తెలిపారు. కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఉ.5-15 ని.లకు "సుప్రభాత హారతి"8-30 గం.లకు అష్టోత్తర శతనామ పూజ,10-00 గం.లకు మాతృశ్రీ శారదా మాత జీవిత చరిత్ర విశేషాలు పఠనం నిర్వహించారు. 10-30ని.కు శ్రీ లక్ష్మి కల్యాణి ఎంటర్ ప్రైజెస్ ప్రై.లి. ప్రొప్రైటర్. చందువోలు వీరవెంకట సత్యనారాయణ(సత్తి పండు గారు)వారి కుటుంబ సభ్యుల సౌజన్యం తో పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమాలలో సమితి సభ్యులు నువ్వుల బాబ్జీ,మండవిల్లి వెంకట్రావు, ఆచంట సత్యనారాయణ, తోటకూర సత్తిబాబు, తోటకూర సూర్య ప్రభాకరరావు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో సావిత్రిబాయి పూలే జయంతి



గండేపల్లి ప్రజాపాలన ప్రతినిధి :గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల గ్రంధాలయ విభాగం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్. డా. ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సావిత్రి బాయి జయంతిని భారతదేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా జరుపుకుంటున్నాము. భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని, ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారు అని తెలిపారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు అని వివరించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి నేడు మహిళలు విద్య అభ్యసించడానికి కారణభూతులు సావిత్రి బాయి పూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్. వి.సత్యనారాయణ, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. ఎ. వానతి, గ్రంథాలయ విభాగాధిపతి కె. అశోక్ కుమార్, జాతీయ పర్యావరణ మిత్ర టి.గంగాధర్, కె,నాగబాబు, రమ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేనకి దశతో దిశ తెల్పిన నూతనసంవత్సరం వేడుకలు




పిఠాపురం ప్రజాపాలన ప్రతినిధి: ఇంతింతై వటుడింతై అన్నట్లు పిఠాపురం నియోజకవర్గంలో జనసేన చాపక్రింది నీరులా ప్రాకుతుంది. ఇక్కడి ఓటర్లు ఎప్పుడూ విలక్షణమైన తీర్పుని ఇవ్వడం ఒక పరిపాటి. అభ్యర్థి లోకలా?నాన్లోకలా? అనే ప్రాంతీయ బేధం చూపారు.పార్టీల అజెండా లే ముఖ్య మంటారు.పిఠాపురం లో జనసేన గతం కంటే చాలా మెరుగని చెప్పవచ్చు. ఆ అనుమానం కాస్త మొన్నటి నూతన సంవత్సరం వేడుకలు పటాపంచలు చేశాయి.వివరాల్లోకి వెళితే.....పిఠాపురంలో అంతంత మాత్రమే ఉన్నా జె ఎస్పీ శేషు కుమారి సారథ్యంలో ఇక్కడి మన్ననలు పొందలేక పోయిందని చెప్పవచ్చు. మరో కోణం సారథ్యం వహించిన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ కొంతమేర పార్టీ ఉనికి కి దిశ,దశ చూపించారని చెప్పవచ్చు. అయితే ఎమ్మెల్యే టిక్కెట్ పొందాలనే కోరికతో వృత్తిని కొద్దిగా దూరం పెట్టి శ్రమను,ఆర్థికంగా నూ ఖర్చు చేశారని చెప్పవచ్చు. ఈ ప్రక్రియలో నియోజక వర్గ ప్రజలలో ఒక గుర్తింపు పొందారు.అయితే కొంత అసంతృప్తి ఉన్నప్పటికీ పార్టీ నిర్ణయాలకు లోబడి క్రమశిక్షణ కలిగిన నాయకుడుగా గుర్తింపు తెచ్చుకున్నారు.ప్రస్తుత పిఠాపురం నియోజకవర్గం జె ఎస్పీ ఇంచార్జి గా నియమింపబడిన తంగేళ్ళ ఉదయ శ్రీనివాస్ నాన్ లోకల్ అయినప్పటికీ ఉత్తేజం గల యువకుని గా గుర్తించి పార్టీ అధి నేత నిర్ణయానికి కట్టుబడి పిఠాపురం నియోజక వర్గ భాధ్యతలు స్వీకరించారు. నాడు ఈయన్ని నియమించడంతో కేడర్ కి ఈయన నాన్ లోకల్ గా కొంత అసహనం చూపినప్పటికీ శ్రీనివాస్ ప్రతీ గ్రామాన్ని మెల్ల మెల్లగా సందర్శించి ప్రజలను ఆకట్టుకున్నారు.ప్రజల మధ్య తిరుగతూ వారి సమస్యల పట్ల ఆసక్తిని కనబరుస్తూ మరింత చేరువయ్యారు.అతి తక్కువ కాలంలో ప్రత్యర్థి పార్టీల నుండి కార్యకర్తలకు ఆకర్షితులై జనసేన లోకి చేరికలు చేయడంలో భారీగా శ్రమించారనే చెప్పవచ్చును. బహిర్గతంగా జనసేన లోకి చేరాలనే అభిమాన ఉన్నప్పటికీ అధికార పార్టీ నాయకులతో మొహమాటం అడ్డొచ్చి బాహాటం గా రాలేకపోతున్నారు. ఈ ఆటంకం కాస్తా నూతన సంవత్సర వేడుకలు జనసే న భవితను బహిర్గతం చేశాయి. స్థానిక అధికారపార్టీ నేత ఆశించిన విధంగా మరలా పిఠాపురం టిక్కెట్ కి అవకాశం రాకపోవడం తో నిరాశకు లోనై ఈ వేడుకలకు దూరమయ్యారు. దీంతో ఆయన కేడర్ డైలమా లో పడ్డారు. పొత్తుల్లో భాగంగా పిఠాపురం టిక్కెట్ టీడీపీ కే దక్కుతుందనే ఆశతో మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిఠాపురంలో ప్రధానంగా జెఎస్పీ,టీడీపీ ల మధ్యే పోటా పోటీ గా వేడుకలు జరిగాయి. అశేష జనం జె ఎస్పీ శిబిరంలో చేరడంతో ఇవి విజయోత్సవ వేడుకలా?లేక నూతన సంవత్సర వేడుకలా అని పలువురు నివ్వెరపోయారు.ఉప్పెనలా వేడుకల్లో ప్రజలు పాల్గొంటే వారి వారి రాజకీయ భవిష్యత్తు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.ఏది ఏమైనప్పటికీ తమకే విజయం వరిస్తుందని ఎవరికి వారే ధీమా వ్యక్తంచేస్తున్నారు.కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుని ఈ పొత్తులు ఏ స్థాయికి తీసుకు వెళతాయో వేచి చూడాలి.

## రోడ్డు ప్రమాదంలో రామవరం గ్రామానికి చెందిన వ్యక్తి మృతి



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. : రామవరం గ్రామానికి చెందిన కొండేపూడి నవీన్ (18%ఏతేం%) తన తల్లిదండ్రులకు మొదటి సంతానం. నవీన్ జగ్గంపేట గవర్నమెంట్ హై స్కూల్ లో 8వ తరగతి వరకు చదువుకొని తల్లిదండ్రులతో వ్యవసాయ పనులు చేస్తున్నాడు. గత కొన్ని రోజులుగా రామవరం గ్రామానికి చెందిన సింగర్ల మహేష్ బాబు, కళ్యాణం చిన్న మరిడియ తో కలిసి ముమ్మిడి వరపు నారయ్య గారి సప్లై కంపెనీలో పనిచేస్తున్నారని, నిన్న అనగా ది. వి 31.12.2023 వ తేదీన సుమారు రాత్రి 11 గంటలకు వీళ్ళ ముగ్గురు నారాయణ సప్లై కంపెనీలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని నారయ్య గారి మోటార్ సైకిల్ (%ూా05 ణు% 0154) ను తీసుకుని నవీన్ మోటార్ సైకిల్ నడుపుతూ, మిగతా ఇద్దరినీ మోటారసైకిల్ వెనకాల కూర్చోపెట్టుకుని జగ్గంపేట వెళ్లి బిర్యానీ ప్యాకెట్లు తెచ్చుకుందామని ఉద్దేశంతో రామవరం గ్రామం నుంచి జగ్గంపేట వైపు తిరుగుతుండగా అదే సమయంలో రాజమండ్రి నుంచి విశాఖపట్నం వైపు వెళుతున్న లారీ %ఖూా%56 7705 నడుపుచున్న డ్రైవర్, నిర్లక్ష్యంగా స్పీడుగా వచ్చి నవీన్ నడుపుతున్న మోటార్ సైకిల్ వెనక నుండి గుద్దగా కొండేపూడి నవీన్ కిందకు పడిపోయినందున నవీన్ తల మీద నుండి లారీ చక్రాలు వెళ్లినందున తల నుజ్జు నుజ్జు అయి అక్కడికక్కడే చనిపోయినాడు అని మిగతా ఇద్దరికీ బలమైన రక్తపు గాయాలు అయినవి అని వారి ప్రస్తుతం కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారని, లారీ డ్రైవర్ ను అదుపులో తీసుకుని వారిపై కేసు నమోదు చేశామని జగ్గంపేట ఎస్సై నాగార్జున రాజు గారు తెలియజేశారు.

## ఒమ్మి రఘురామ్ కు శుభాకాంక్షల వెల్లువ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: నూతన సంవత్సరం 2024 పురస్కరించుకొని సరస్వతీపుత్రులు, వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు,కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ ను నియోజకవర్గం నాలుగు మండలాల నుండి పలువురు పార్టీ కార్యకర్తలు, నాయకులు, తల్లిదండ్రులు, అధికారులు, అభిమానులు కలసి సాలువాలు బొకేలు,పూలదండలు,పండ్లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జగ్గంపేటలో వివేకానంద విద్యాసంస్థలలో ఒమ్మి రఘురామ్, జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులతో కలసి కేక్ లు కట్ చేసి పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామ్ సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి, పార్టీ ప్రముఖులకు, జగ్గంపేట నియోజకవర్గ ప్రజలకు, తల్లిదండ్రులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు, వివేకానంద కుటుంబసభ్యులు, పార్టీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు తోట నరసింహానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జై భీమ్ యూత్ సభ్యులు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా గండేపల్లి మండలం నీలద్రిరావుపేట జై భీమ్ యూత్ సభ్యులు సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రివర్యులు మాజీ పార్లమెంటు సభ్యులు తోట నరసింహం కి మరియు యువ నాయకులు తోటరాంజికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు తెలియజేసిన వారిలో జై భీమ్ యూత్ గౌరవ అధ్యక్షులు సేవా తాతబాబు, సాడగిరి నడిపి అప్పారావు, లండా వెంకటరమణ ,లండా సత్తిబాబు, కాకి శ్రీను,శీలం వీర్రాజు,జోడా చైతన్య కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మరోతి శివ గణేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం తాళ్ళూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ కోసం ప్రచారం చేస్తూ రాబోవు రోజుల్లో జరగబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఇంటింటికి కరపత్రాలు పంచుతూ కాంగ్రెస్ జెండాలు చేతబట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ప్రచారం సాగించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులుగా ప్రజలకు రాత్రింబవళ్లు అందుబాటులో ఉంటానని, అవసరమైనప్పుడు వివిధ సమస్యల పరిష్కారం కోసం కరపత్రం లో గల నా ఫోన్ నెంబర్ కు సంప్రదించ గలరని ప్రజలకు శివ గణేష్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు,%ణతీ% నక్కా సత్యనారాయణ,యడ్లపల్లి శ్రీనివాస రావు,చంద్రమౌళి వెంకటరత్నం అనే చిన్నారి, కాటే జయ, తంగెళ్ల గణేష్, సైనం కిషోర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్వతతో 60 కేజీల కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన బదిరెడ్డి గోవింద్,అతని అనుచరులు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం నగర పంచాయతీ 3వ వార్డు కౌన్సిలర్, ఎమ్మెల్యే పర్వత ముఖ్య అనుచరుడైన బదిరెడ్డి గోవింద్ బాబు ఆధ్వర్యంలో భారీ అనుచరగణంతో ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్రప్రసాద్ నివాసానికి చేరుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బదిరెడ్డి గోవింద్ బాబు, బదిరెడ్డి వెంకన్న బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 60 కేజీల భారీ కేకుని ఎమ్మెల్యే పర్వతతో కట్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్యే పర్వత పుట్టినరోజు ఇటీవలే కావడం,వెంటనే నూతన సంవత్సరం రావడంతో భారీ కేకు ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలియచేసామని బదిరెడ్డి బ్రదర్స్ అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత ప్రతి ఒక్కరినీ పేరు పేరున ఆప్యాయంగా పలకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు చౌదరి రాంబాబు,జువ్విన వీర్రాజు,దలే కిషోర్,లోగీసు శేఖర్,భీశెట్టి రాజా అధిక సంఖ్యలో వైయస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి,టి,జి కులాల వారు ఆధార్ కార్డు కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

ఆసిఫాబాద్ జిల్లా జనవరి 06 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలోని పి టి జి కులాల వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్ డి ఓ సురేష్, తో కలిసి పి టి జి కుల సంఘాల నాయకులు, పటేళ్లతో "ప్రధానమంత్రి జన్ మన్ పథకం" ద్వారా పిటిజిల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పి టి జి ఆదివాసి, గిరిజనుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన "జన్ మన్" పథకం లబ్ధి పొందాలంటే జిల్లాలోని పి టి జి కులాల వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు కలిగి ఉండాలని తెలిపారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 07, జనవరి 2024

# స్టాక్ మార్కెట్ వీరంగం దేనికి సంకేతం ?

దేశంలో పెరుగుతున్న ఆదాయ అసమానతలు ఈ మార్కెట్ వీరంగానికి ప్రధాన కారణం. దేశంలో ఒక శాతం ధనికులు లక్షల కోట్ల రూపాయల ఆస్తులు కలిగి ఉన్నారు. ప్రతీ ఏటా ధనికుల సంపద ఇబ్బడిముబ్బడిగా పెరుగుతోంది. దేశంలోని ధనిక కుటుంబాలు 2022–23లో 20 లక్షల కోట్ల రూపాయల వ్యక్తిగత సంపద పెంచుకున్నట్లు నిపుణులు చెబుతున్నారు. దీనిలో కొంతభాగం దేశీయ స్టాక్ మార్కెట్‌లోకి ప్రవేశించింది. అందుకే గత ఏడాది దేశీయ ఫండ్స్ నుంచి 20 బిలియన్ డాలర్లు, 15 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు మన దేశీయ స్టాక్ మార్కెట్ లోకి వచ్చాయి. మన దేశీయ సెన్సెక్స్‌లో ఇండెక్స్ 72,000 దాటిందని, ఇది ప్రభుత్వ ఘనతగా కొన్ని పత్రికలు, ప్రభుత్వ అనుకూల ఆర్థికవేత్తలు హంగామా చేస్తున్నారు. ఇదే ఊపులో ఇండెక్స్ ఒక లక్ష దాటినా ఆశ్చర్యం లేదని ఊదరకొడుతున్నారు!! లోతుగా పరిశీలిస్తే సెన్సెక్స్‌లో ఉండే 30 కంపెనీల వెయిటేజీలో ఆరు కంపెనీలకు దాదాపు 48 శాతం వెయిటేజీ ఉంది. అవి ఆర్ఐ ఎల్, ఐటిసి, ఇన్ఫోసిస్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి ఈ షేర్‌ల ధరలను బట్టి సెన్సెక్స్ పెరగడం, తగ్గడం జరుగుతోంది. సెన్సెక్స్ పెరుగుదల, తగ్గుదల ఆరు కంపెనీలపై ఆధారపడి ఉంటే, అది ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులను ఎలా ప్రతిబింబిస్తుంది? దేశ ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా ఉంటే అభివృద్ధి సూచికలు అన్నింటిలో మన దేశం ఎందుకు తీసికట్టుగా ఉంటోంది? 80 కోట్ల మంది ప్రభుత్వం నెలకు ఇచ్చే ఐదు కేజీల తిండిగింజలపై ఎందుకు ఆధారపడి ఉన్నారు? ప్రజల ఆదాయాలు, జీవన ప్రమాణాలు దిగజారి, కుటుంబ అప్పు ఎందుకు పెరుగుతోంది? కనీవినీ ఎరుగని నిరుద్యోగం దేశంలో ఎందుకు తాండవ మాడుతోంది? కాబట్టి ఆర్థిక వ్యవస్థ తీరు తెన్నులకు, సెన్సెక్స్ పరుగులకు ఎలాంటి సంబంధం లేదని మనకు తెలుస్తుంది. దేశంలో పెరుగుతున్న ఆదాయ అసమానతలు ఈ మార్కెట్ వీరంగానికి ప్రధాన కారణం. దేశంలో ఒకశాతం ధనికులు లక్షల కోట్ల రూపాయల ఆస్తులు కలిగి ఉన్నారు. ప్రతీ ఏటా ధనికుల సంపద ఇబ్బడిముబ్బడిగా పెరుగుతోంది. దేశంలోని ధనిక కుటుంబాలు 2022–23లో 20 లక్షల కోట్ల రూపాయల వ్యక్తిగత సంపద పెంచుకున్నట్లు నిపుణులు చెబుతున్నారు. దీనిలో కొంతభాగం దేశీయ స్టాక్ మార్కెట్‌లోకి ప్రవేశించింది. అందుకే గత ఏడాది దేశీయ ఫండ్స్ నుంచి 20 బిలియన్ డాలర్లు, 15 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు మన దేశీయ స్టాక్ మార్కెట్ లోకి వచ్చాయి. గతేడాది సెన్సెక్స్‌లో ధనికుల పెట్టుబడులపై వారికి 20 శాతం దిగుబడి రావడం విశేషం!! 2024లో సైతం ధనిక మదుపుదారులకు లాభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు తగ్గించే సూచనలు కనిపిస్తు న్నాయి. దీని ప్రభావం మన దేశంపై కూడా పడుతుంది. అమెరికాలోని మదుపుదారులు అక్కడ చౌకగా రుణాలు పొంది, వాటిని అమెరికన్, ఇండియా స్టాక్ మార్కెట్‌లలో సైతం పెట్టుబడులు పెట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కూడా వడ్డీరేట్లు తగ్గిస్తే, ఇక్కడ దేశీయ మదుపుదారులు స్టాక్ మార్కెట్‌లలో పెట్టే మొత్తాలు ఇంకా పెరుగుతాయి. స్టాక్ మార్కెట్ల పూనకం కొనసాగుతుంది. అయితే, రిటైల్ మదుపుదారులు స్టాక్ మార్కెట్‌లలో స్పెక్యులేటివ్ పెట్టుబడులు పెద్దఎత్తున పెడుతుండడం ఆందోళనకరం. ఫ్యూచర్ మార్కెట్‌లో లాభాలు రావాలంటే, ఎక్కువ సంఖ్యలో షేర్‌లు కొనాలి. ఉదాహర ణకు క్యాష్ మార్కెట్‌లో 100 ముఖవిలువతో 20 వేల షేర్లు కొనాలంటే, 20 లక్షల రూపాయలు ఖర్చు చేయాలి. అదే డెరివేటివ్ మార్కెట్‌లో పది శాతం మార్జిన్ అమౌంట్ చెల్లిస్తే సరిపోతుంది. అయితే, షేర్ ధరలు పడిపోతే, భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇతర దేశాల్లో క్యాష్ మార్కెట్‌లో డెరివేటివ్ మార్కెట్ వాటా ఐదు నుంచి పది శాతం ఉంటుంది. మన దేశంలో ఇది 400 రెట్లు ఉంది. ఒకవేళ, మార్కె ట్లు ఉన్నపళంగా కుప్పకూలితే దీని ప్రభావం అప్పుల మీద, చెల్లింపుల మీద పడుతుంది. అప్పుడు పారు బకాయిల భారం పెరుగుతుంది. దీనర్థం ఏమిటంటే ప్రజల సొమ్ముతో కార్పొరేట్లు, బడా ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్‌లో పెద్దఎత్తున లాభాలు ఆర్జిస్తున్నారు. నష్టం వస్తే బ్యాంకులకు, ఎన్‌బిఎఫ్‌సి లకు పంగనామాలు పెడుతున్నారు. ఒక రైతు ట్రాక్టర్ కొనుక్కోవ డానికి ఆయనకు 14 శాతం నుండి 16 శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు. కానీ కాల్ మనీ, షార్ట్ టర్మ్ లోన్ పేర్లతో స్టాక్ బ్రోకర్లకు, మదుపుదారులకు కారుచౌకగా అప్పులు దొరుకుతున్నాయి. నిజ ఆర్థిక వ్యవస్థ కన్నా, స్టాక్ మార్కెట్ అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వాలు పనిచేయడం వల్ల ఇదంతా జరుగుతోంది 1996లో ఎన్రాన్ కంపెనీ విద్యుత్ ఉత్పత్తి చేస్తామని ఇలాగే ప్రభుత్వ బ్యాంకుల నుండి అప్పు తీసుకుని, ఆనాటి మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకుని చివరికి ఉత్పత్తి చేయకుండానే మన దేశం నుంచి ఉడాయించింది. దానికి అప్పు ఇచ్చిన బ్యాంకులు మునిగాయి. ఆ కంపెనీలో షేర్లు కొన్న సామాన్య మదుపుదారులు మునిగారు. చివరికి ఆ కంపెనీ ఉద్యోగులు కూడా మునిగిపోయారు. స్టాక్ అప్షన్ల పేరుతో ఎన్రాన్ ఉద్యోగులకు ఇచ్చిన షేర్లు చిత్తు కాగితాలుగా మిగిలాయి. కింగ్ ఫిషర్, నీరవ్ మోడీల కథలు ఇవే కదా!! 2021–22లో ఎఫ్‌డిఐ రూపేణా రూ.4.37 లక్షల కోట్లు మన దేశ ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశిస్తే, 2022–23 సంవత్సరంలో మన దేశంలోకి విదేశీ పెట్టుబడులు భారీగా తగ్గి రూ.3.67 లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. మన దేశంలోకి వచ్చిన ఎఫ్‌డిఐ కూడా సేవా రంగంలోకి, సాఫ్ట్‌వేర్ రంగంలోకి కీలకంగా వచ్చింది. తయారీ రంగం, నిర్మాణ రంగంలో, నైపుణ్య మెరుగుదల రంగంలోకి ఎఫ్‌డిఐ నామమాత్రంగా వచ్చింది. ఇది దేశ అభివృద్ధికి ఎలా దోహదపడుతుంది? అస్థిరమైన విదేశీ పెట్టుబడుల కోసం అర్రులు చాస్తున్నారు. విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థలను ఎలా దెబ్బ తీస్తాయో, 80, 90 దశకంలో ఆగేయాసియా దేశాల ఆర్థిక వ్యవస్థల పతనం చూస్తే తెలిసి పోతుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్నా, ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడులు కోసం ఎగబడుతూ, చేయని పని లేదు.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor.prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన దినపత్రికలో ప్రచురించబడును**

# గాజా : అంతులేని యుద్ధం !



ప్రభుత్వ ఆదేశాలతో జరిగే మారణకాండ, జాతి ప్రక్షాళన చర్యలతో ఇజ్రాయిల్ ముందుకు సాగగలుగుతోందంటే దానికి ప్రధాన కారణం అమెరికా సామ్రాజ్యవాదం ఇందుకు పూర్తి మద్దతును అందించడమే. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ జరగాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో 150 దేశాలు ఓటు వేసినా, ఈ దిశగా అస్సలు ఎలాంటి కదలికా లేదు. భద్రతా మండలిలో ఇటువంటి తీర్మానాలన్నింటినీ అమెరికా వీటో చేయడమే ఇందుకు ప్రధాన కారణం. మూకుమ్మడి హత్యాకాండను సాగించడానికి ఒకపక్క ఇజ్రాయిల్‌కు మారణాయుధాలను, మందుగుండు సామగ్రిని అందిస్తూ, మరోపక్క గాజాలో పౌర మరణాలను తగ్గించడం గురించి అమెరికా నయవంచనతో మోసపూరితంగా మాట్లాడుతోంది. కొత్త సంవత్సరం 2024లోనూ గాజాలో సైనిక ఆపరేషన్ కొనసాగుతుందని ఇజ్రాయిల్ రక్షణ బలగాలు (ఐడిఎఫ్) ప్రకటించాయి. హమాస్‌ను పూర్తిగా నిర్మూలించేవరకు గాజాలో యుద్ధం కొనసాగి తీరుతుందని ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పదే పదే చెబుతూ వస్తున్నారు. ఈజిప్ట్‌తో వున్న గాజా సరిహద్దును ఇజ్రాయిల్ నియంత్రిస్తుందని కూడా ఆయన చెప్పారు. అంటే మొత్తంగా గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయిల్‌కు పూర్తి నియంత్రణ వుంటుంది. గాజా స్ట్రిప్‌లో మూడు మాసాల పాటు వైమానిక, పదాతి, నావికా దళ ఆపరేషన్లు కొనసాగిన తర్వాత కూడా హమాస్‌ను ఇజ్రాయిల్ సాయుధ బలగాలు నిర్మూలించలేక పోయాయి. లేదా హమాస్ కార్యకర్తలు ప్రదర్శించే ప్రతిఘటనను అంతం చేయలేకపోయాయి. అంటే హమాస్‌ను సైనిక బలగాలు నిర్మూలించలేవన్నది వాస్తవం. ఒకవేళ సైనికపరంగా ఓడించినా, ఏదో ఒక రూపంలో మళ్లీ తలెత్తడం ఖాయం. గాజాలో పూర్తిగా జాతి ప్రక్షాళన జరిగేలా చూడాలన్నదే ఇజ్రాయిల్ సాగిస్తున్న ఈ అంతులేని యుద్ధం వెనుక గల అసలు లక్ష్యం. ఇరుకుగా వుండే ఈ సన్నని ప్రాంతంలో ఎవరూ నివసించకుండా చూడాలని భావిస్తోంది. గాజా నుండి పాలస్తీనియన్లందరినీ తరిమికొట్టి, ఆకలితో మాడ్చి చంపాలని చూస్తోంది. పాలస్తీనా ప్రజల వరకు, ఈ

విపత్తు 1948 లోనే ప్రారంభమైంది. ఇంకా కొనసాగుతునే వుంది. అక్టోబరు 7 నుండి, ఇప్పటివరకు (డిసెంబరు మూడో వారం వరకు) గాజాపై ఇజ్రాయిల్ దాదాపు 29 వేల బాంబులతో దాడులు జరిపింది. ఇరాక్‌లో అమెరికా బాంబు దాడులతో దీన్ని పోల్చి చూసినట్లైతే ఇరాక్‌లో 2004–2010 మధ్య కాలంలో 3678 బాంబులను మాత్రమే వేశారు. 85 శాతం మంది ప్రజలు ఇప్పటికే నిర్వాసితులయ్యారు. డిసెంబరు 12న ప్రపంచ బ్యాంక్ వెల్లడించిన వివరాల ప్రకారం, 77 శాతం ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు, పార్కులు, కోర్టులు, లైబ్రరీలతో సహా 72 శాతం పౌర భవనాలు, 68 శాతం కమ్యూనికేషన్ వసతులు, గాజాలోని పారిశ్రామిక జోన్ యావత్తూ ఇజ్రాయిల్ దురాక్రమణలో తుడిచి పెట్టుకుపోయాయి. గత 88 రోజులుగా సాగుతున్న ఈ మారణహోమంలో 22 వేల మందికి పైగా మరణించారు. అంటే ప్రతి రోజూ దాదాపుగా 250 మంది చనిపోయారన్నమాట. వీరిలో దాదాపు 90 మంది వరకు చిన్నారులే వున్నారు. గాజా నుండి పాలస్తీనా ప్రజలను సమూలంగా నిర్మూలించాలన్న ప్రకటిత లక్ష్యంతో ఇజ్రాయిల్ సాయుధ బలగాలు ఒక పద్ధతి ప్రకారం సాగిస్తున్న ఊచకోతకు యావత్ ప్రపంచం సాక్షీభూతంగా నిలిచింది. ఇదేమీ అతిశయోక్తితో చెబుతున్నది కాదు, మితవాద ప్రభుత్వంలోని మంత్రులు దీని గురించి బహిరంగంగానే ప్రకటించారు. ఈ ఘర్షణకు పరిష్కారంగా పాలస్తీనా పౌరులందరూ వలస వెళ్ళిపోవాలని యూదు తీవ్రవాద జాతీయ భద్రతా మంత్రి బెన్–గివిర్, ఆర్థిక మంత్రి స్మాట్రిచ్‌లు పిలుపిచ్చారు. గాజా ప్రజలు వలస వెళ్లిపోవడాన్ని ప్రోత్సహించడంపై దృష్టి కేంద్రీకరించేందుకు ఈ యుద్ధం ఒక అవకాశాన్ని కల్పించిందని బెన్–గివిర్ వ్యాఖ్యానించారు. స్మాట్రిచ్ కూడా దీన్ని సమర్ధించారు. గాజా ప్రజలు స్వచ్ఛందంగా వలస వెళ్ళేలా ప్రోత్సహించాల్సి వుందంటూ ఆయన కూడా మాట్లాడారు. సెటిల్‌మెంట్లను ఏర్పాటు చేయడంతో పాటు గాజా స్ట్రిప్ భూభాగాన్ని ఇజ్రాయిల్ శాశ్వతంగా తన అదుపులో వుంచుకుంటుందని జోస్యం చెప్పారు. ఉత్తర సినారు ప్రాంతం (ఈజిప్ట్‌కు సమీపాన గల) పాలస్తీనియన్లకు ఆశ్రయం

పొందడానికి ఎంత మంచి ప్రాంతమో అంటూ ఇజ్రాయిల్ మీడియాలో చర్చలు కూడా జరుగుతున్నాయి. పాలస్తీనా వ్యతిరేక ఆపరేషన్‌ను విస్తృతంగా చేపట్టడానికి నెతన్యాహు మితవాద ప్రభుత్వం, అక్టోబరు 7న హమాస్ జరిపిన దాడిని అవకాశంగా తీసుకుంది. వెస్ట్ బ్యాంక్, తూర్పు జెరూసలేంలో పాలస్తీనియన్లపై దాడులను ఉధృతం చేసిన తీరు చూస్తే ఇది స్పష్టమవుతోంది. ఇజ్రాయిల్ ఆర్మీ దాడుల్లో, సెటిలర్లు జరిపిన దాడిలో వెస్ట్ బ్యాంక్‌లో 300 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. 4,700 మందికి పైగా అరెస్టయ్యారు, నిర్బంధించబడ్డారు. పాలస్తీనా రైతులు వ్యవసాయ కార్యకలాపాలు చేపట్టకుండా నిలువరించారు. వారి ఆలివ్ చెట్ల దిగుబడులను కోసుకోనివ్వకుండా అడ్డగించారు. వారి భూములను, ఇళ్ళను లాక్కున్నారు. వెస్ట్ బ్యాంక్ అంతటా 7 లక్షల మంది ఇజ్రాయిలీ సెటిలర్లు అక్రమంగా నివాసాలను ఏర్పరచుకున్నారు. అక్కడి పాలస్తీనీయులను బంటుస్థాన్ తరహా ప్రాంతాలకు బలవంతంగా తరివేస్తున్నారు. 'బంటుస్థాన్' లనేవి దక్షిణాఫ్రికాలో వర్ణవివక్ష ప్రభుత్వం పెత్తనం చేసినప్పుడు ఉనికిలో వుండేవి. ఈ ప్రాంతాలు కటిక దారిద్ర్యానికి, వెనుకబాటుతనానికి, వర్ణవివక్షకు నిలువెత్తు సాక్ష్యంగా వుండేవి. ఇప్పుడు పాలస్తీనీ యులు అటువంటి దుర్భర స్థితికి నెట్టబడ్డారు. ప్రభుత్వ ఆదేశాలతో జరిగే మారణకాండ, జాతి ప్రక్షాళన చర్యలతో ఇజ్రాయిల్ ముందుకు సాగగలుగుతోందంటే దానికి ప్రధాన కారణం అమెరికా సామ్రాజ్యవాదం ఇందుకు పూర్తి మద్దతును అందించడమే. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ జరగాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో 150 దేశాలు ఓటు వేసినా, ఈ దిశగా అస్సలు ఎలాంటి కదలికా లేదు. భద్రతా మండలిలో ఇటువంటి తీర్మానాలన్నింటినీ అమెరికా వీటో చేయడమే ఇందుకు ప్రధాన కారణం. మూకుమ్మడి హత్యాకాండను సాగించడానికి ఒకపక్క ఇజ్రాయిల్‌కు మారణాయుధాలను, మందుగుండు సామగ్రిని అందిస్తూ, మరోపక్క గాజాలో పౌర మరణాలను తగ్గించడం గురించి

అమెరికా నయవంచనతో మోసపూరితంగా మాట్లాడుతోంది. ఇజ్రాయిల్, ఉక్రెయిన్‌లకు అందచేయాల్సిన 10.6 కోట్ల డాలర్ల సహాయ ప్యాకేజీ అమెరికన్ కాంగ్రెస్‌లో స్తంభించిన నేపథ్యంలో బైడెన్ ప్రభుత్వం డిసెంబరు మాసంలోనే రెండుసార్లు ఇజ్రాయిల్‌కు అత్యవసర ఆయుధాల అమ్మకాలను ఆమోదించింది. 10.6 కోట్ల డాలర్లకు పైగా మొత్తం విలువ చేసే 14 వేల రౌండ్ల ట్యాంక్ మందుగుండు అమ్మకాలను మొదటిసారిగా ఆమోదించారు. దాని తర్వాత రెండోసారి అత్యవసరంగా 14.75 కోట్ల డాలర్ల విలువ చేసే పరికరాల అమ్మకాలను ఆమోదించారు. వీటిలో ఇజ్రాయిల్ అప్పటికే కొనుగోలు చేసిన 150 ఎంఎం షెల్స్‌ను ఉపయోగించడానికి అవసరమైన పరికరాలు ఫ్యూజులు, చార్జర్లు, ప్రైమర్లు వంటివి వున్నాయి. ఐక్యరాజ్య సమితి నిర్వహించే పాఠశాలలు, ఆస్పత్రుల్లో ఆశ్రయం పొందుతున్న మహిళలు, పిల్లలు, ఆరోగ్య సిబ్బందిని చంపడానికి ఈ షెల్స్‌ను ఉపయోగిస్తున్నారు. గాజాలో సాగుతున్న మారణకాండ, ఊచకోత పట్ల అమెరికా పూర్తి ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. ఇజ్రాయిల్, అమెరికా సామ్రాజ్యవాదం మధ్యగల సంబంధాన్ని అర్థం చేసుకోలేకపోతే పాలస్తీనియన్ల జాతి ప్రక్షాళన ప్రక్రియ గురించి అర్థం చేసుకోలేం. సెటిలర్, వలసవాద దేశంగా ఇజ్రాయిల్ మనుగడ సాగిస్తోంది. అమెరికా సామ్రాజ్యవాదం పూర్తి స్థాయి మద్దతుతో దశాబ్దాలుగా అది మరింతగా బలపడుతోంది. ఇజ్రాయిల్ మాదిరిగా మరే ఇతర దేశానికి కూడా అమెరికా ఇంతలా ఆయుధాలను అందచేస్తూ, ఆర్థికంగా మద్దతివ్వలేదు. కేవలం అమెరికా జోక్యం కారణంగానే ఈజిప్ట్‌తో మొదలుపెడితే, ఒకదాని తర్వాత మరొకటిగా అరబ్ దేశాలన్నీ పాలస్తీనా ప్రయోజనాలను మోసగించడం ద్వారా ఇజ్రాయిల్‌తో శాంతి, సహకారానికి ప్రయత్నిస్తూ వచ్చాయి. లౌకిక అరబ్ జాతీయవాద శక్తులను ఎదుర్కొనడానికి, ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాలకు వెసులుబాటు కల్పిస్తూ, రాజకీయ, సామాజిక మార్పును వ్యతిరేకించే రాజ్యాలు (రియాక్షనరీ కింగ్‌డమ్), షేక్‌లకు అమెరికా ఆసరాగా నిలిచింది. వీటిలో తాజాది అబ్రహమ్ ఒప్పందాలు. అరబ్ దేశాల పాలకులు పాలస్తీనియన్లను కించపరిచినప్పటికీ అరబ్ దేశాల ప్రజలు మాత్రం ఎన్నడూ పాలస్తీనాకు తమ మద్దతును, సంఘీభావాన్ని వీడలేదు. మొత్తంగా అరబ్ ప్రాంతంలో గాజా ప్రజలకు పెద్ద ఎత్తున మద్దతును అందిస్తూ ప్రస్తుతం తలెత్తిన ఈ తిరుగుబాటు, ఆందోళనలు అమెరికా–ఇజ్రాయిల్ కూటమి ఏం చేసినా, పాలస్తీనా ప్రజల పోరాటం ఎన్నడూ కూడా ఏకాకి కాదు, అణచివేతకు గురవదని స్పష్టం చేస్తున్నాయి. లెబనాన్ సరిహద్దుల్లో ఇజ్రాయిల్ బలగాలు, హిజ్బుల్లా మధ్య ఘర్షణలు, ఎర్ర సముద్రంలో ఆత్మాహుతి దాడులు ఉధృతం కావడంతో ప్రాంతీయ ఘర్షణలు మరింత విస్తరిస్తున్నాయనడానికి ఇవి కొన్ని సంకేతాలు. ఈ చర్యల ఫలితంగా తలెత్తే పర్యవసానాలు ప్రస్తుతమున్న భౌగోళిక, రాజకీయ సమతుల్యతను దెబ్బతీయవచ్చు.

# కొత్త జతగాడు..!

గత కాలం వెళ్ళి పోయింది
పాత కాలపు మిత్రుడిలా !
నూతన సంవత్సరమొచ్చింది
కొత్త స్నేహితుడి చిరునవ్వులా..!!
పాత ఏడాది అంతా రిత్త కాదు
కొత్తది మాత్రం సరికొత్త అవ్వదు
కొత్త పాత మేలు కలయికతోనే
కాల రేఖ కొత్త పుంతలు తొక్కుతుంది
జీవిత నౌకను సవ్యంగా నడిపిస్తుంది..!
గడిచిన ఏడాది అనుభవాల పేటిక
పొడిచిన సంవత్సరం అనుభూతుల వేదిక
గత కాలం చేదు జ్ఞాపకాలయితే
వర్తమానం స్వాదు ఫలాల సాదృశ్యం ..!
గతం ఆత్మీయుడిలా నిన్ను పెనవేసుకుని వుంటే



అతిథిలా సాదరంగా స్వాగతం పలుకుతున్నాడు
కొత్త సంవత్సరం జతగాడు నీకు..!!

**జి. సూర్యనారాయణ**

## ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



చందర్లపాడు జనవరి 6 ప్రజా పాలన ప్రతినిధి గ్రామం లో ఎంపీ లాడ్స్ నిధులు రూ. 25 లక్షల అంచనా వ్య యంతో నూతనంగా నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హా ల్ భవనాన్ని రూ. 40 లక్షల అంచనా వ్యయంతో నూ తనంగా నిర్మించిన వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కేం ద్రం(గోడౌన్)లను ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహా న్ రావు ఎంపీ కేశినేని నాని ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభి వృద్ధికి ఎంపీ నిధుల నుంచి ఇప్పటికీ రూ. 10 కోట్లను కేటాయించిన కేశినేని నానికి నియోజకవర్గ ప్రజల త రఫున కృతజ్ఞతలు తెలిపారునియోజకవర్గంలో మం చినీటి ట్యాంకర్లు, రక్షిత ఓవర్ హెడ్ ట్యాంకులు, క మ్యూనిటీ హాల్ భవన నిర్మాణాలు, స్మశాన వాటిక ప్ర హరీ గోడలు ఇలా అనేక అభివృద్ధి పనులకు ఎప్పు డు అడిగినా ఎంపీ నిధులను కేశినేని నాని కేటాయిం చారన్నారు. ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ నియో జకవర్గాన్ని అభివృద్ధి చేయాలనేచిత్తశుద్ధితో, సంక ల్పంతో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఎంపీ నిధులను అడిగేవారు. నా వంతు బాధ్య తగా అభివృద్ధి కోసం ఎంపీ నిధులను కేటాయించాన ని తెలిపారుఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధు లు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ గోడ అభివృద్ధి పనులను ప్రారంభించినఎమ్మెల్యే జగన్మోహన్ ఎంపీ కేశినేని నాని



. చింతల పాడు గ్రామంలో ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ. 20 లక్ష ల అంచనా విలువతో నూతనంగా నిర్మించిన ఎస్సీ క మ్యూనిటీ హాల్ భవనం రూ. 15 లక్షల అంచనా వ్య యంతో నిర్మించిన ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ గోడ అభివృద్ధి పనులనుఎమ్మెల్యే మొండితోక జగన్ మో హన్ రావుఎంపీ కేశినేని నానిప్రారంభించారు ఈ సం దర్భంగా ఎంపి మాట్లాడుతూ మొండితోక జగన్ మో హన్ రావు లాంటి వ్యక్తులు ఎమ్మెల్యేలుగా ఉంటేనే నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు ఎ మ్మెల్యేగా ఆయన పనితీరు ప్రశంసనీయం అన్నారు. ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ఎమ్మెల్యే డా క్టర్ మొండితోక జగన్ మోహన్ రావులపై కొంతమంది కావాలని ఉద్దేశపూర్వకంగా బురదచల్లుతున్నారన్నా రు నేను వారిని అతి దగ్గరగా గమనించానువారి ఇరు వురు సోదరుల వ్యక్తిత్వం, ఆలోచన మంచివన్నా రు ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారు లు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు

## 552 రోజులుగా పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట జనవరి 6 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలో గత 552 రోజులుగా పేదవారికి ఆకలి తీర్చే గొప్ప ఉద్దేశంతో అన్నా క్యాంటీన్ ను మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో పలువు రు తెదేపా నాయకులు ఈ అన్నా క్యాంటీన్ ను కొన సాగిస్తూ వస్తున్నారు. అదే క్రమంలో శనివారం మాజీ ఎమ్మెల్యే తాతయ్య వితరణతో అన్నా క్యాంటీన్లో భో జనాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ పేదవారు ఎవరు ఆకలితో అలమటిం చకూడదనే ఉద్దేశంతో ఈ అన్నా క్యాంటీన్ ప్రవేశపెట్టా మని ఆయన తెలిపారుఈ అన్నదాన కార్యక్రమాన్ని మైనేని రాధాకృష్ణ, పద్మనాభుని కుటుంబరావు,దే వు లపల్లి రామస్వామి,అన్నెపాక దుర్గా మహేశ్వరరా వు, షేక్ షరీఫ్,నటుకుల రవి గార్ల ఆధ్వర్యంలో ప్రారంభిం చారుఈ కార్యక్రమంలో మార్తి అచ్చయ్య,సూరా సతీ ష్,కుంభ కోటి,సర్వేపల్లి శ్రీనివాస్, వేట వెంకయ్య, కోట ప్రభోజి, మెకానిక్ సత్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులారా! ఓటు హక్కును సద్వినియోగ పరచండి




ప్రజాపాలన ప్రతినిధి, గుడ్లవల్లేరు : ప్రతి విద్యార్థి ఓటు హక్కును సద్వినియోగపరచుకుని నవ భారతాన్ని నిర్మించాలని గుడివాడ ఆర్డీవో పి. పద్మావతి కోరారు. గుడ్లవల్లేరు లో శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల మరియు అంగలూరు జడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థులకు వివిప్యాట్, ఎలక్ట్రానిక్ ఓటింగ్ లపై అవగాహనా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. విద్యార్థులతో ప్రత్యేక ఓటింగ్ బూత్ నిర్వహించి, ఈవిఎం లపై ఓటు ఎలా వేయాలో చేసి చూపించారు. గ్రామాల్లోనూ ఓటింగ్ పై చైతన్యపరచాలని విద్యార్థులను ఆర్డివో కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ రెహ్మాన్ మస్తాన్, కళాశాల ప్రిన్సిపాల్ బి కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కోదండరామ్, హైస్కూల్ హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలోకి భారీగా చేరికలు



నరసాపురం, జనవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన పార్టీ సిద్ధాంతాల పట్ల, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల పట్ల, బొమ్మిడి నాయకర్ నాయకత్వం పట్ల ఆకర్షితులై నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం కొత్తోట, కాళీపట్నం గ్రామాల నుంచి కొప్పాడ శ్రీనివాసరాజు, కొప్పాడ నరసింహస్వామి, బాలం శ్రీనివాస్, బాలం ప్రభాకర్, కొపనాతి ఓంకార్ రాజు, కొల్లు రాజు, బాలం రామారావు వారి అనుచరులు సుమారు 100 మంది శుక్రవారం స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నరసాపురం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వీరికి శ్రీ బొమ్మిడి నాయకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన వారు పార్టీ శ్రేణులతో కలిసి రానున్న ఎన్నికలలో పార్టీ విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు ఆకన చంద్రశేఖర్, సీనియర్ నాయకులు కొల్లాటి గోపీకృష్ణ, బందెల రవీంద్ర, వాతాడి కనకరాజు, నిప్పులేటి తారక రామారావు, గుబ్బల మార్రాజు, తిరుమాని సీతామహాలక్ష్మి, పెమ్మాడి కిరణ్, తోట నాని, వాతాడి రమేష్, అయితం చిన్ని, కొట్టు రామాంజనేయులు, ఇంటి మురళి, పోలిశెట్టి సాంబ, యడ్లపల్లి మహేష్, గ్రంధి నాని, జడ్డు మల్లిఖార్జున్, మైల శివకుమార్, పొన్నమండ ముత్యాలరాజు, కుసుమ విజయ్ కిరణ్, పెమ్మాడి సుధాకర్, కవురు మురళి పలువురు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులు న్యాయపరమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి



బాపట్ల జిల్లా ప్రజపాలన జనవరి 6: బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ కార్మికులు చేస్తున్న నిరసన నిరసన కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ మరియు జనసేన పార్టీ కోఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన సైనికులు సంఘీభావం తెలిపారుఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగన్వాడీ కార్యకర్తల పట్ల నిర్లక్ష్యం వ్యక్తం చేసిందని ఇప్పుడు పారిశుద్ధ్య కార్మికులు పట్ల కూడా నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని అన్నారుమున్సిపల్ కార్మికుల డిమాండ్లలో సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనంఇవ్వాలని, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, హెల్త్ అవలెన్స్ ఇవ్వాలని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలను, మున్సిపల్ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని అన్నారు నియోజవర్గంలో లక్ష అరవై వేలకు పైగా జనాభా ఉంటే పారిశుద్ధ కార్మికులు సుమారు 140 మంది మాత్రమే ఉన్నారని వెంటనే సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు పేరుకేమో జిల్లా తెచ్చానని చెప్పుకుంటూ కొంతమంది పారిశుద్ధ కార్మికులను అధికారులు, నాయకులు తమ సొంత పనులకు వినియోగించుకుంటున్నారని దీనివలన సిబ్బంది కొరత ఏర్పడడంతో ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం నిల్వ ఉంటుందన్నారుతెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్వాడి కార్యకర్తలను, పారిశుద్ధ కార్మికులను, మున్సిపల్ కార్మికుల న్యాయం పరమైన డిమాండ్లన్నిటిని నెరవేరుస్తామని అన్నారు. జనసేన పార్టీ కోఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ...జనసేన పార్టీ – తెలుగుదేశం పార్టీ సంకీర్ణ ప్రభుత్వంలోనే ప్రజల సమస్యలు తీరతాయని అన్నారు జిల్లా తెచ్చామని చెప్పుకుంటున్న నాయకులు నేడు ప్రజల సమస్యలు పట్టించు కోవడం లేదు అన్నారు సైకో ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చలేదన్నారు. ఈ వైసిపి ప్రభుత్వం లో చెత్త మీద కూడా పన్ను వేసి నా ముఖ్యమంత్రి నేడు జీతాలు ఎందుకు పెంచడం లేదన్నారు.మున్సిపల్ కార్మికుల ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, హెల్త్ అవలెన్స్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమము లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎన్ లో విశ్వ విద్యాలయ క్రికెట్ పోటీలకు శిక్షణ




నరసాపురం, జనవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక శ్రీ వై.ఎన్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన ఆది కవి నన్నయ యూనివర్సిటీ క్రికెట్ టీమ్ సెలెక్షన్ గత నెల డిసెంబర్ 30, 31 తేదీలలో కళాశాల క్రికెట్ మైదానంలో జరిగినాయి. సుమారు 150 కళాశాలల విధ్యార్థులు ఈ ఎంపికలో పాల్గొనగా వీరిలో 16 మందితో కూడిన క్రికెట్ టీమును సెలెక్షన్ కమిటీ ఎంపిక చేశారు. ఈ టీము జనవరి 6 తేదీవరకు కళాశాలలో శిక్షణ పూర్తిచేసుకుని ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ పోటీలకు తమిళనాడులో ఈ నెల 10 న జరగబోయే మొదటి మ్యాచ్ కు హాజరవుతుందని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జె.సునీల్ తెలిపారు. తమ కళాశాలలో ఇటువంటి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడం పట్ల కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకటరత్నం, కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, కళాశాల యాజమాన్యం ఈ సందర్భంగా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.


























## విద్యార్థులకు ఓటింగ్ పై అవగాహన



ప్రజాపాలన ప్రతినిధి, గుడ్లవల్లేరు : నవ భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ ఓటింగ్ పై అవగాహన కలిగి వుండాలని ఆర్డీవో పి.పద్మావతి అన్నారు. శనివారం గుడ్లవల్లేరు ఎఎఎన్ఎమ్ అండ్ వివిఆఎస్ఆర్ పాఠశాల, అంగలూరు జడ్పీ బాలికోన్నత పాఠశాలల్లో ప్రత్యేక ఓటింగ్ బూత్ నిర్వహించి, వివిప్యాట్, ఈవిఎంలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో తల్లిదండ్రులను ఎలక్ట్రానిక్ ఓటింగ్ పై చైతన్యపరచాలని విద్యార్థులను ఆర్డీవో కోరారు. గుడ్లవల్లేరు, గుడివాడ తహాశీల్దార్లు రెహ్మాన్ మస్తాన్, ఆంజనేయులు, ఎస్ఆర్ జిఇసి ప్రిన్సిపాల్ బి. కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కోదండరామ్, హెచ్ఎం బివిఆర్, ఆర్ఐ, విఆర్వో, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శక్తీశ్వరస్వామి రాజగోపుర ప్రతిష్ట



భీమవరం, జనవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) : దక్షిణకాశీగా పిలవబడే భీమవరం మండలం యనమదుర్రు గ్రామంలో వెలిసిన శ్రీ పార్వతీ సమేత శక్తిశ్వరస్వామివారి రాజగోపుర శిఖర ప్రతిష్ట కార్యక్రమాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు ఈ పుణ్య కార్యక్రమానికి హాజరై హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతో స్వామివారిని దర్శించుకున్నారు. రాజగోపుర శిఖర ప్రతిష్టతో పాటు మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, హెూమాలను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వార్ల తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ విధమైన మహా పుణ్య కార్యక్రమములో తాము కూడా భాగస్వాములు కావడం తమ పూర్వజన్మ సుకృతమని గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఈ ప్రత్యేక పూజల్లో ఆయన తనయుడు గ్రంధి రవితేజ కూడా పాల్గొన్నారు.

### రా.. కదలిరా సభకు లక్షలాదిమంది: సీతారామలక్ష్మి



భీమవరం, జనవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) : పశ్చిమగోదావరి జిల్లా. ఆచంటలో ఆదివారం నిర్వహించ నున్న చంద్రబాబు రా.. కదలిరా మహాసభకు జిల్లా నుండి లక్ష యాభైవేల మంది ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో హాజరు కానున్నారని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెదేపా పోలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి పితాని సత్యనారాయణ, మహాసభ నిర్వహణ పరిశీలకులు, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిల్లా శాసనసభ్యులు, ఇన్చార్జులు, మాజీ ఎమ్మెల్సీలు, పరిశీలకులు, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకుల పర్యవేక్షణలో మహాసభ వేదిక ప్రాంగణ ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయని చంద్రబాబు సభను ప్రభుత్వ పోలీస్, రెవెన్యూ ఇతర సంబంధిత శాఖల అనుమతులతో నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ మహాసభకు భీమవరం నియోజక వర్గంనుండి భారీ సంఖ్యలో మోటార్ బైకులు, కార్లు, ఆటోలు, బస్సులలో తరలి వెళ్ళనున్నారని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల టిడిపి కుటుంబ సభ్యులు, ప్రజలు రేపు జరగనున్న ఆచంట రా.. కదిలిరా మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా తోట సీతారామలక్ష్మి కోరారు.

## మార్కెట్లోకి పారాచూట్ అడ్వాన్స్డ్ సంపూర్ణ హెయిర్ ఆయిల్

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : మారికో లిమిటెడ్ ప్రీమియం హెయిర్ న్యూరిష్మెంట్ బ్రాండ్ అయిన పారా చూట్ అడ్వాన్స్డ్, కేశ సంరక్షణలో సరికొత్త ఆవిష్కరణ, పారాచూట్ అడ్వాన్స్డ్ సంపూర్ణ హెయిర్ ఆయిల్‌ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు తీసుకువస్తోంది. పారాచూట్ అడ్వాన్స్డ్ సంపూర్ణ కోకోనట్ హెయిర్ ఆయిల్ వినియోగదారులకు ఒత్తైన, పొడవాటి, నల్లని జుట్టును అందించడంలో తిరుగులేని పరిష్కారాన్ని అందించడం ద్వారా శిరోజ సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. ఈ తరహాలో మొట్టమొదటి రకం ఉత్పత్తి కొబ్బరి విశ్వసనీయమైన మంచితనాన్ని ఐదు ప్రత్యేక మూలికలైన ఉసిరి, మందార, అలోవెరా, మెంతి, కరివేపాకు వంటి సుసంపన్నమైన లక్షణాలతో మిళితం చేస్తుంది. ఈ నూతన ఉత్పత్తి శిరోజాలకు అదనపు సంరక్షణను అందిస్తుందని మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సోమశ్రీ బోస్ అవస్థి పేర్కొన్నారు.

## నాగిశెట్టిపల్లె పంచాయతీలో నూతన పెన్షన్లు పంపిణీ చేసిన సర్పంచ్ అనంతరెడ్డి



బ్రహ్మంగారిమఠం ప్రజా పాలన ప్రతినిధి:దేశంలోనే అవ్వా తాతలు, వితంతువులు, వికలాంగులకు రూ 3 వేలు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్టం ఆంధ్రప్రదేశ్ అని, ఈ ఘనత సీఎం జగన్ కు దక్కుతుందని నాగిశెట్టి పల్లె సర్పంచ్ వాకమళ్ళ అనంతరెడ్డి అన్నారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం నాగిశెట్టిపల్లి పంచాయతీ సచివాలయంలో పరిధిలో నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీలో శనివారం సర్పంచ్ పాల్గొన్నారు.నూతన పెన్షన్ లబ్ధిదారులు రేవూరి వెంకటయ్య, ఆరేళ్ల పోతులూవిరయ్య, నాలి చిన్న సుబ్బయ్య, ఈది లక్ష్మమ్మ, దగ్గుబాటి పెంచలయ్య, నాలి రవణమ్మ, బిజి వేముల శివమ్మ, మందల పెంచలమ్మ,అను లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ హరీంద్ర ఆధ్వర్యంలో సర్పంచ్ అనంత రెడ్డి చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి మాట నిలబెట్టుకున్నారన్నారు.గతంలో కొత్త పెన్షన్ మంజూరు కావాలంటే ఎవరైనా చనిపోతేనే వచ్చేదన్నారు. జగన్ పాలనలో అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, మండల జడ్పిటిసి రామ గోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మండలం నాయకులు వెంట పల్లెలకు వెళ్లినప్పుడు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయన్నారు. చంద్రబాబు పాలనలో చట్టబద్ధత లేని జన్మభూమి కమిటీలు రాజ్యమేలాయన్నారు. జగన్ పాలనకు చంద్రబాబు పాలనకు బేరీజు వేసుకుని ప్రజలు వైఎస్ జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అధికారమే పరమావధిగా చంద్రబాబు కుళ్ళు కుతంత్రాలతో, దుష్టచతుష్టయం తో పావులు కదుపుతున్నారన్నారు. పెన్షన్ లబ్ధిదారులకు నూతన సంవత్సర మరియు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన పెన్షన్ లబ్ధిదారులు తమకు నూతనముగా పెన్షన్ రావటానికి కృషి చేసిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కి జడ్పిటిసి రామ గోవిందరెడ్డి ఎంపీపీ వీరనారాయణరెడ్డి మండల నాయకులు సర్పంచ్ అనంతరెడ్డి సచివాలయ సిబ్బంది కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ చిన్న పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న మునిసిపల్ ఉద్యోగుల సమ్మె



నరసాపురం, జనవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) :ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఉద్యోగ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, సమానపనికి సమానవేతనం ఇవ్వాలని, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన శిబిరంలో పాల్గొని ముఖ్యమంత్రి ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఉద్యోగాలుపర్మెంట్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పిస్తానని ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తానని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను మరచిపోయారని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గత 15 నెలలుగా చాలీ చాలని జీతాలతో భద్రతలేని ఉద్యోగంతో అనేక మానసికమైన ఇబ్బందులతో ఉద్యోగాలలో కొనసాగుతున్నారని ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం అమలు చేయాలని ఉద్యోగులు కార్మికులు మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారని విమర్శించారు. తక్షణమే మున్సిపల్ కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్క రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికు ఉద్యోగులు ఎం.వి సత్య నారాయణ, సిహెచ్ వాసు, టి .పార్థసారథి అధికారి మధు, నల్లి థామస్, కె .శ్యాంమ్, అనంతలక్ష్మి, టి కళ్యాణి, ఎస్కే అమీనా, కె .సుజాత, డి వరలక్ష్మి, జై భవాని తదితరులు పాల్గొన్నారు.

## రూ .100 కోట్లతో భీమవరం పట్టణం అభివృద్ధి: ప్రభుత్వ విప్ గ్రంధి



భీమవరం, జనవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరం పట్టణ అభివృద్ధికి గత నాలుగున్నరేళ్ళుగా 100 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. నియోజకవర్గంలో మూడు కోట్ల నిధులతో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలలో శనివారం గ్రంధి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా 26వ వార్డు సెయింట్ ఆన్ స్కూల్ ఏరియాలో రూ. 84 లక్షల నిధులతో నిర్మించే సిసి రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కోటి 62 లక్షల రూపాయల నిధులతో నిర్మించే రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. తదనంతరం భీమవరం మండలం యనమదుర్రు గ్రామంలో రూ .24 లక్షల రూపాయలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. రూ .29 లక్షల నిధులతో నిర్మించిన హరిజనపేటలోని సీసీ డ్రైను, రజకుల వీధిలో నిర్మించిన సిసి డ్రైనును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల కోరికమేరకు, సూచన మేరకు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు.యనమదుర్రు డ్రైనుపై నిర్మించిన వంతెనలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణం నిమిత్తం 36 కోట్ల నిధులను మంజూరు చేయించడం జరిగిందని ప్రస్తుతం భీమవరం పట్టణానికి కోటి లీటర్ల మంచినీరు సరఫరా అవుతుండగా దాని సామర్థ్యాన్ని పెంచడం జరిగిందని ఇకనుండి రెండు కోట్ల 70 లక్షల లీటర్ల మంచినీటిని పట్టణ ప్రజలకు అందించడం జరుగు తుందని అన్నారు. అమృత పథకం పేజ్ 2 లో మరో 36 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఈ నిధులతో పట్టణం లో ఎక్కడెక్కడ ఓ హెచ్ ఆర్ లు నిర్మించాలి, పైపు లైన్లు ఏర్పాటుచేయాలనే దానిపై డిజైన్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. భీమవరం జిల్లా కేంద్రం అయిన నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా పెద్ద ఎత్తున పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.



## బుద్ధా నోరు అదుపులో పెట్టుకో..: వైఎస్సార్ నాయకుడు జాన్ బెన్నీ

ప్రజాపాలన ప్రతినిధి, గుడ్లవల్లేరు : బుద్ధా వెంకన్న నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని ఎఐసిసి వ్యవస్థాపక అధ్యక్షుడు, వైఎస్సార్ నాయకుడు జాన్ బెన్నీ లింగం హెచ్చరించారు. కొడాలి నాని విదేశాలకు పారిపోతాడన్న బుద్ధా వ్యాఖ్యలను జాన్ని బెన్నీ ఖండిస్తూ 2019 లో బుద్ధి చెప్పినా చంద్రబాబుకు జ్ఞానోదయం కాలేదని, మరల 2024 ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి, సిఎం జగన్ కు ప్రజలు మరలా బ్రహ్మరథం పట్టనున్నారన్నారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**నాగిశెట్టిపల్లె పంచాయతీలో**
**డాక్టర్ సంపత్ కుమార్ సిహెచ్ఓ పావని**




బ్రహ్మంగారిమఠం ప్రజాపాలన ప్రతినిధి: ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాగిశెట్టిపల్వద్యులు డాక్టర్ సంపత్ కుమార్ లావణ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.బ్రహ్మంగారిమఠం మండలం నాగిశెట్టిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో ప్రతినెల ఓ గ్రామం రెండు రోజులు ఫ్యామిలీ ఫిజికల్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు బాలింతలు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ సంపత్ కుమార్ సిహెచ్ఓ పావని తెలిపారు, శనివారం, నాగిశెట్టి పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య మరియు నాగిశెట్టి పల్లె సర్పంచ్, ఉప సర్పంచ్ పోతులూ వీరయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతు బజార్ వద్ద అడ్డంకులు ఎన్నో..



నూజివీడు, జనవరి 06, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని రైతు బజారులోనికి వెళ్లాలంటే వినియోగదారులు అనేక ఇబ్బందులు పడక తప్పడం లేదు. వాహనాలు పార్కింగ్ చేయవలసిన స్థలంలో తోపుడు బండ్లు పెట్టి అమ్మకాలు కొనసాగిస్తూ ఉండడం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రైతు బజారు లోపల షాపులు ఖాళీగా ఉండగా, గేటు బయట పార్కింగ్ స్థలంలో తోపుడుబండ్లను అధికారులు ఎలా అనుమతించారని పలువురు సామాజికవేత్తలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సామాన్య వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

## సంజీవయ్య నగర్ 15వ బూత్‌లో భవిష్యత్ కు గ్యారెంటీ తెదేపా నాయకులు

గోకవరం ప్రజా పాలన జనవరి 6: మండల కేంద్రమైన గోకవరం సంజీవయ్య నగర్ 15వ బూత్ లో శనివారం నాడు నిర్వహించిన భవిష్యత్ కు కు గ్యారంటీ కార్యక్రమంలో తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు.ఈ సందర్భంగా చీకట్ల రాజు,గున్నూరి లాజరు మాట్లాడుతూ మహాశక్తి కార్యక్రమం ద్వారా ప్రతి మహిళకు మేలు జరుగుతుందని,ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సంవత్సరాల నుండి ప్రతి ఆడపిల్లకు 59 సంవత్సరాల వచ్చేవరకు నెలకి 1500 చొప్పున నగదు జమ అవుతుందని,తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకున్నా పిల్లలందరికీ సంవత్సరానికి 15000 రూ.లు చెప్పున అందించడం జరుగుతుందని, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించబడుతుందని,ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూ.లు రైతు భరోసా ఇవ్వబడునని, యువగళం ద్వారా నిరుద్యోగులకు ప్రతి నెలా 3000 రూ.లు అందించబడునని,పెరిగిన గ్యాస్ ధరలు దృష్టిలో ఉంచుకొని దీపం పథకం ద్వారా సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వబడతాయని, ఇంటింటికి ఉచితంగా మంచినీటి కుళాయి కలెక్షన్లు ఇవ్వబడతాయని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో చీకట్ల రాజు గున్నూరి లాజరు సామంతులు యేసు, మెప్పెల్లి జయరాజు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపిలో 70 మంది యువత రావడం అభినందనీయం: టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము

గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటిస్తున్న పలు సంక్షేమ పథకలకు అకరిస్తులై పలు పార్టీలకు చెందిన యువత టిడిపిలో రావడం అభినందనీయమాని గుడివాడ టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక బైపాస్‌రోడ్డులోని టిడిపి కార్యాలయంలో స్థానిక 14వ వార్డుకు చెందిన పలు పార్టీలకు చెందిన 70 మంది యువతకు ఇన్‌చార్జి వెనిగండ్ల రాము టిడిపి పార్టీ కండువా కప్పి అహ్వానించారు. ఈ సందర్బంగా 14వ వార్డుకు చెందిన కె.ప్రసాద్, శివనాగరాజులు మాట్లాడతూ కొంత మంది నాయకులు బడుగు బలహీన వర్గాల ప్రజలను గాలికి వదిలేసి దాచుకోవటం దోచుకోవటం వంటి కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు. వెనిగండ్ల రాము చేస్తున్న సేవా భావాలు నచ్చి టిడిపిలోకి రావుడం జరిగిందన్నారు. 2024 ఎన్నికలలో వెనిగండ్ల రాము గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధద్యక్షుడు దింట్యాల రాంబాబు, తదితరలు పాల్గొన్నారు.



## సంక్రాంతికి టీడీపీ, జనసేన లిస్ట్..

విజయవాడ, జనవరి 6, :లుగుదేశం-జనసేన పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు దాదాపు కొలిక్కి వచ్చినట్టు కనిపిస్తోంది. ఇరుపార్టీలకు అమోదయోగ్యమైన రీతిలో సీట్ల సర్దుబాటు ఉంటుందని టీడీపీ చెబుతోంది. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సైతం సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చినట్టేనని స్పష్టం చేశారు. వారం పదిరోజుల్లో జాబితాను విడుదల చేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైసీపీ ప్రచార కార్యక్రమాలలో దూకుడు పెంచడం, అభ్యర్థుల మార్పులు, చేర్పులతో జాబితాలను ప్రకటిస్తూ హడావుడి చేస్తోంది. మరోవైపు టీడీపీ-జనసేన కూటమి ఖరారైన ఎవరు ఎక్కడ పోటీ చేస్తారనే విషయంలో మాత్రం స్పష్టత కొరవడింది. అభ్యర్థులను అధికారికంగా ప్రకటించక పోవడంతో ఎవరితో ఎక్కడ చేస్తారనే దానిపై సందిగ్ధత నెలకొంది. పిఠాపురం, అనకాపల్లి వంటి ప్రాంతాల్లో టీడీపీ-జనసేన సమన్వయ సమావేశాలు రసాభాసగా మారాయి. ఈ నేపథ్యంలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జాబితా విడుదలపై స్పష్టత ఇచ్చారు. వారం పదిరోజుల్లోనే జాబితాను విడుదల చేస్తామని చెప్పారు. జనసేనతో సీట్ల సర్దుబాటు విషయంలో ఎలాంటి పేచీ లేదని స్పష్టం చేశారు. జనసేన నుంచి కూడా సానుకూల స్పందన ఉందని, ఇరుపార్టీలకు అమోదయోగ్యంగానే సీట్ల సర్దుబాటు ఉంటుందని చెప్పారు. జనసేన నుంచి ఎలాంటి ఒత్తిడి లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. పరస్పర అవగాహనతోనే ముందుకు వెళుతున్నామని చెప్పారు. స్థానికంగా బలాబలాలను బేరీజు వేసుకుని పట్టువిడుపులతో ముందుకు వెళుతున్నట్టు చెప్పారు. చాలా నియోజక వర్గాల్లో అభ్యర్థులను ప్రకటించాల్సిన అవసరం ప్రత్యేకంగా లేదని అక్కడ అభ్యర్థి ఎవరనే విషయంలో క్యాడర్‌కు స్పష్టత ఉందని చెప్పారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలకు తావు లేదని చెప్పారు. జనసేన-టీడీపీ కూటమి తరపున ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక కొలిక్కి వచ్చిందని, ఇరు పక్షాల మధ్య చర్చల తర్వాత దానిని అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. ఎన్నికల ప్రచారం వెనుకబడిపోతున్నామనే ఆందోళన తమకు లేదని, టీడీపీ మీద ఎలాంటి ఒత్తిడి లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం తమ పార్టీకి సానుకూలంగా ఉందని చెప్పారు. ప్రశాంత్ కిషోర్‌తో సంప్రదింపులు జరపడం పెద్దగా ప్రాధాన్యత ఏమి లేదన్నారు. ప్రజలు ఓ నిర్ణయానికి వచ్చిన తర్వాత మిగిలిన విషయాలన్ని చిన్నచిన్న అంశాలేనని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు చెప్పారు. ప్రశాంత్ కిషోర్‌తో భేటీ రొటీన్ పొలిటికల్ ఎక్సర్‌సైజ్ మాత్రమేనని చెప్పారు. పార్టీ పని పార్టీ నాయకులు చేసుకుంటూ పోతారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమని చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

# పార్టీల్లో బీసీ జపం..



విజయవాడ, జనవరి 6, : ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలకు గడువు ముంచుకొస్తుంది. ప్రధాన పార్టీలన్ని ఓట్ల వేటలో పడ్డాయి. కీలకమైన బీసీ ఓటు బ్యాంకుపై తెలుగుదేశం, వైసీపీ ఫోకస్ పెట్టాయి. బీసీల పార్టీ తమదంటే తమదే అంటూ రెండు పార్టీలు చెప్పుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ఒక అడుగు ముందుకేసిన తెలుగు దేశం పార్టీ జయహో బీసీ పేరుతో 40 రోజుల పాటు సమావేశాలకు సిద్ధమైంది. ఇక ఏపీలోని బీసీ కులసంఘాలన్ని వైసీపీకి మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేశాయి. ఒక్క వైసీపీనే బీసీల పార్టీ అని ప్రకటించాయి. ఏపీలో ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ ప్రధాన రాజకీయ పార్టీలు కులాలవారీ ఓట్లను ఆకట్టుకునే పనిలో పడ్డాయి. టీడీపీ ? వైసీపీ రెండింటిలో ఏ పార్టీ అయినా అధికారంలోకి రావాలంటే బీసీ ఓటు బ్యాంకు ఎంతో కీలకం. ఒకప్పుడు టీడీపీకి అండగా ఉన్న బీసీలంతా గత ఎన్నికల్లో జగన్ బాట పట్టారు. దీంతో టీడీపీకి ఇబ్బందులు తప్పలేదు. అందుకే వచ్చే ఎన్నికల్లో బీసీ ఓట్ల కోసం ఎవరి ప్రయత్నాల్లో వారు పడ్డారు. మరోవైపు బీసీ కులసంఘాలు కూడా తమ వాదన తెర మీదకు తెస్తున్నాయి. ఇప్పటికే సామాజిక సాధికార యాత్ర పేరుతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఆకట్టుకునే పనిలో పడింది అధికార వైసీపి. బస్సు యాత్రల ద్వారా బీసీలకు చేసిన సంక్షేమాన్ని చెప్పుకొస్తుంది. మరోవైపు తెలుగుదేశం పార్టీ కూడా జయహో బీసీ పేరుతో ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. మొత్తం 40 రోజుల పాటు నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా బీసీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. బీసీల సమస్యలు, వారికి ఎలాంటి అవసరాలున్నాయి, ఏ రకంగా బీసీలను అన్ని విధాలుగా పైకి తీసుకురావచ్చు అనే అంశాలపై ఈ సమావేశాల్లో చర్చించి పార్టీ అధిష్టానానికి నివేదికలు ఇస్తారు. అంతేకాదు బీసీల కోసం ప్రత్యేకంగా మేనిఫెస్టో కూడా తయారుచేస్తామని ప్రకటించారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు. జయహో బీసీ కార్యక్రమంపై టీడీపీ సెంట్రల్ ఆఫీస్‌లో వర్క్ షాప్ నిర్వహించారు. టీడీపీకి మొదటి నుంచీ బీసీలు అండగా ఉన్నారని, వచ్చే ఐదేళ్లలో బీసీలను ఆదుకుంటామని చెప్పుకొచ్చారు. మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చేలా బీసీలు సహకరించాలని కోరారు చంద్రబాబు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలపై దాడులు పెరిగిపోయాయని ఆరోపించారు చంద్రబాబువిజయవాడలో ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారేష్ ఆధ్వర్యంలో 90 బీసీ సంఘాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. వైసీపీ ఎంపీలు ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేస్తున్న పార్టీ ఒక్క వైసీపీయేనని తీర్మానం చేశారు. అందుకే రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని కుల సంఘాలు ప్రకటించాయి. సీఎం జగన్ ప్రజల జీవితాలను బాగుచేస్తున్నారని, ఆయన పాలనలో బీసీల పిల్లలు అమెరికాలో చదువుకుంటున్నారని కృష్ణయ్య అన్నారు. చంద్రబాబు 14 ఏళ్లు పాలించి బీసీలకు చేసిందేం లేదని మండిపడ్డారు. మరోవైపు, వైఎస్సార్సీపీ హయాంలో బీసీలకు జరిగిన మంచి గురించి రేపటి నుంచి అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం చేయాలని అన్ని బీసీ సంఘాలు తీర్మానం చేశాయి. సీఎం జగన్ బడుగు, బలహీన వర్గాల బలమైన గొంతుక అని ఏపీ బీసీ సంఘం అధ్యక్షుడు మారేష్ తెలిపారు. నవరత్నాల ద్వారా బీసీలకు జరిగిన మేలును 175 నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తామని చెప్పారు. 139 బీసీ కులాలు సీఎం జగన్ వెంట నడుస్తాయని అన్నారు. చంద్రబాబు బీసీ నేత అచ్చెన్నాయుడిని పక్కకుపెట్టి పవన్ కళ్యాణ్ ను అక్కున చేర్చుకున్నారని విమర్శించారు.

ఇన్నేళ్లు చంద్రబాబు బీసీలకు చేసింది శూన్యమని మండిపడ్డారు. టీడీపీ జయహో బీసీ, మరోవైపు బీసీ సంఘాలు వైసీపీకి మద్దతుగా సమావేశాలతో జనవరి 5 నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రాజకీయం మొదలైంది.

## టీడీపీకి కేశినేని గ్యాప్ ఎందుకు..?



విజయవాడ, జనవరి 6, :విజయవాడ పార్లమెంట్ స్థానం నంచి తెలుగుదేశం పార్టీ వేరే అభ్యర్థిని నిలబెడుతుందని ఈ సారికి టిక్కెట్ లేదని సిట్టింగ్ ఎంపీ కేశినేని నానికి హైకమాండ్ స్పష్టత ఇచ్చింది. పార్టీ వ్యవహారాలలో పెద్దాగ జోక్యం చేసుకోవద్దని కూడా సలహా ఇచ్చింది. నిజానికి టీడీపీ హైకమాండ్ ఇలా ఎన్నికలకు రెండు, మూడు నెలల ముందు ఎవరికీ చెప్పదు. కానీ కేశినేని నానికి మాత్రం చెప్పింది. ఈ అంశం పార్టీలో కలకలం రేపుతోంది. తిరువూరు సభ బాధ్యతను పార్టీ కేశినేని చిన్నికి ఇచ్చిన తర్వాత అక్కడ సభా ఏర్పాట్లపై కేశినేని చిన్న ఏర్పాటు చేసిన సమావేశానికి నాని వెళ్లారు. అక్కడి విషయాలు పరిధి దాటిపోయాయి. దీంతో ఏదో ఒకటి తేల్చకపోతే ఇలాంటి సమస్యలు పెరిగిపోతాయన్న ఉద్దేశంతో వెంటనే టీడీపీ హైకమాండ్ నిర్ణయం తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. కేశినేని నాని వ్యవహారశైలిపై మొదటి నుంచి టీడీపీ హైకమాండ్‌కు అసంతృప్తి కలిగిస్తూనే ఉంది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన వ్యవహరించిన తీరు.. చంద్రబాబు మాటలను కూడా పట్టించుకోక పోవడం వంటివి హైలెట్ అయ్యాయి. కేశినేని ట్రావెల్స్ వ్యాపారాన్ని మూసివేసే విషయంలో ఆయన వ్యవహరించిన తీరు చంద్రబాబును నొప్పించిందని చెబుతారు. అయితే రాష్ట్ర విభజన సమయంలో జరిగిన ఉద్యమాల సమయంలో ఆయన పనితీరుతో చంద్రబాబు అలాంటి మైనస్‌లను పక్కకు పెట్టి టిక్కెట్ కేటాయించారు. అయితే పార్టీ ఓడిపోయిన తర్వాత ఆయన తీరు మరింత మైనస్ అయింది. పలుమార్లు చంద్రబాబుకు వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. ఓ సారి ఢిల్లీలో బొకే ఇవ్వమని ఇచ్చినా విసిరికొట్టారు. మీడియా లో అలాంటివి చాలా సార్లు హైలెట్ అయ్యాయి. అయితే పార్టీ పరంగా ఆయనను ఎప్పుడూ దూరంగా ఉంచలేదు. కేశినేని వ్యవహారశైలి తీవ్రంగా వివాదాస్పదమయినప్పుడే నాని ఇంటిలో ఆయన కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమం లో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కుటుంబంతో సహా హాజరయ్యారు. ఆ తర్వాత టీడీపీలో ఆయన సోదరుడు కేశినేని శివనాథ్‌ను ప్రోత్సహించడంతో ఆయన మరింతగా ఫైర్ అవుతున్నారు. మధ్యలో ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానంటూ పెద్ద పెద్ద మాటలు కూడా చెప్పారు. ఇవన్నీ ఆయనకు మైనస్‌గా మారాయి. చంద్రబాబుపై సానుకూలంగా ఉన్న కేశినేని నాని లోకేష్ నాయకత్వాన్ని పూర్తిగా విస్మరించారు. ఆయన గురించి అసలు ఎప్పుడూ మాట్లాడలేదు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పుడు స్పందించలేదు. లోకేష్ నిర్వహించిన యువ గళం పాదయాత్రకు సైతం పార్లమెంట్ సభ్యుడుగా ఉన్న కేశినేని నాని హజరు కాలేదు. టీడీపీ బెజవాడ ఎంపీ కేశినేని నాని లోకేష్ పాదయాత్రలో పాల్గొనలేదు. తెలుగు దేశం పార్టీకి ఉన్నదే ముగ్గురు పార్లమెంట్ సభ్యులు . అందులో బెజవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని ఒకరు. అయితే ఆయన వ్యవహర శైలి పార్టీకి మెదటి నుండి తలనొప్పిగానే మారింది. అయితే ఇప్పుడు ఏకంగా లోకేష్ నిర్వహించిన యువరగళం పాదయాత్రకు కనీసం ముఖం కూడా చూపించ లేదు. ఎన్టీఆర్ జిల్లా పరధిలో జరిగిన లోకేష్ పాదయాత్రలో పార్లమెంట్ సభ్యుడి హోదాలో ఉన్న కేశినేని నాని అసలు పాల్గొనకపోవడంపై టీడీపీలో విస్తృత చర్చ జరుగింది. కనీసం పలకరింపుగా కూడ ఆయన రాలేదు. పాదయత్ర, లోకేష్, యువగళం వంటి పేర్లు నాని నోటి వెంట రాలేదు. తర్వాత చంద్రబాబు నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమం విజయవాడలో జరిగిన సమయంలో కూడ కేశినేని నాని దూరంగా ఉన్నారు. ఇలా వరుసగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం, అధికారికంగా నిర్వహించే కార్యక్రమాల్లో అధికార పార్టీకి చెందిన నాయుకులతో కలసి పాల్గొనటం, అధికారులను వెంట పెట్టుకొని నాని ముందుకు వెళ్ళటంపై అనేక చర్చలు జరిగాయి. సాధారణంగా పార్టీలో జరిగే కార్యక్రమాల్లో కీలక నేతలు ముందుండి నడిపించటం ఆనవాయితీ. అయితే ఇప్పుడున్న రాజకీయ పరిస్దితుల్లో అయితే, పార్లమెంట్ సభ్యుడికి ప్రత్యేక స్దానం ఉంటుంది. పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుడిగా ఉండి కూడ పార్టీలో చంద్రబాబు తరువాత అంతటి స్దాయి ఉన్న లోకేష్ నిర్వహించిన పాదయాత్రలో కేశినేని నాని హజరు కాకపోగా.. పార్టీ కార్యక్రమాలను సరిగ్గా నిర్వహించలేదన్న ఆరోపణలు ఉన్నాయి. యువగళం పాదయాత్రను టీడీపీ ఎంత సీరియస్‌గా తీసుకుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అలాంటి కార్యక్రమాన్ని పట్టించుకోకపోతే ఇక ఆయనకు విలువ ఇవ్వాల్సిన అవసరం ఏమి ఉంటుందని టీడీపీ పెద్దల్లో చర్చ జరిగింది. అదే సేమయంలో తాను పార్టీ ద్వారా గెలవలేదని.. తన వ్యక్తిగత ప్రాబల్యంతోనే గెలిచానని ఆయన పదే పదే చెబుతూ వస్తున్నారు. ఇవన్నీ ఆయనపై టీడీపీలో వ్యతిరేకత పెంచాయన్న భావన వ్యక్తమవుతోంది. నారా లోకేష్ తో కేశినేని నానికి విభేదాలు అనేది ఇప్పటివి కావని అంటున్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలోనే ఇద్దరి మధ్య గ్యాప్ వెదలైందని అంటున్నారు. విజయవాడ కార్పొరేషన్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో తలెత్తిన వివాదం కాస్త, తీవ్ర విభేదాలకు దారి తీసిందని అటున్నారు. ఆ సమయంలో కేశినేని నాని ఎవరి మాటా విన లేదు. తన కుమార్తెను స్వయంగా మేయర్ అభ్యర్థిగా ప్రకటింప చేసుకుని తానే అభ్యర్థుల్ని ఖరారు చేసుకుని రంగంలోకి దిగారు. తానే గెలిపిస్తానని.. టీడీపీ జెండాలు కూడా అక్కర్లేదన్నట్లుగా వ్యవహరించారు. ఈ కారణంగా ఇతర టీడీపీ నేతలెవరూ కలిసి రాలేదు. బుద్దా వెంకన్న, నాగుల్ మీరా వంటి నేతలు ఎంపీ నానికి వ్యతిరేకంగా పని చేయటం వలన కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటమి పాలవ్వాల్సి వచ్చింది. ఆ సమయంలో లోకేష్ మాటల్ని కూడా కేశినేని నాని లెక్క చేయకపోవడంతో పరిస్థితి ఇక్కడి వరకూ వచ్చిందని అంచనా వేస్తున్నారు. కేశినేని నానికి మూడో సారి టిక్కెట్ నిరాకరించడానికి ఖచ్చితంగా లోకేషే కారణమని.. ఎంపీ సన్నిహిత వర్గాలు కూడా గట్టిగా నమ్ముతున్నాయి. ఈ మేరకు సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారు.

## కందుకూరు టీడీపీలో తెరపైకి కొత్త పేరు




నెల్లూరు, జనవరి 6, : కొత్తగా నెల్లూరు జిల్లాలో చేరిన నియోజకవర్గం కందుకూరు. 1999 తర్వాత ఇక్కడ తెలుగుదేశంకుఅవకాశమే రాలేదు. నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత కూడా రెండుసార్లు వైసీపీ అభ్యర్థులే ఇక్కడి నుంచి గెలిచారు. ఈసారి మాత్రం ఇక్కడ టీడీపీ పాగా వేయాలనుకుంటోంది. అందు కోసం కాస్త బలంగానే ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇప్పటి వరకూ ఇక్కడ టీడీపీ ఇన్ చార్జ్ గా ఇంటూరి నాగేశ్వరరావు ఉన్నారు. దాదాపుగా ఆయనే టీడీపీ అభ్యర్థి అనే ప్రచారం జరిగింది. అయితే సడన్ గా ఇప్పుడు ఆయనకు పోటీ వస్తున్నారు ఓ మహిళా నేత. ఆమె టీడీపీలో సీనియర్ కాదు, అలాగని రాజకీయాలకు కొత్త మాత్రం కాదు. ప్రస్తుతం బీజేపీలో ఉండి, బీజేపీ కందుకూరు ఇన్ చార్జ్ గా ఉన్న ఉన్నం నళినీ దేవి ఇప్పుడు టీడీపీలో చేరుతున్నారు. టీడీపీ కందుకూరు టికెట్ ఆమెకేననే ప్రచారం బలంగా జరుగుతోంది. ఆ హామీతోనే ఆమె టీడీపీలో చేరుతున్నారని కూడా తెలుస్తోంది. మరి ఎన్నికల వేళ చంద్రబాబు ఎవరికి టికెట్ ఇస్తారో వేచి చూడాలి. ఏడాది క్రితం కందుకూరు నియోజకవర్గం పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమోగింది. 2022 డిసెంబర్ చివర్లో కందుకూరులో జరిగిన టీడీపీ మీటింగ్ లో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 8మంది చనిపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రమాదం సంచలనంగా మారింది. ఆ తర్వాత కందుకూరు ఒక్కసారిగా వార్తల్లోకెక్కింది. ప్రమాదం జరిగిన వెంటనే టీడీపీ స్పందించిన తీరు, స్థానిక నేతలు బాధితుల్ని ఆదుకున్న తీరు స్థానిక ప్రజలకు ఇంకా గుర్తుండే ఉంటుంది. ప్రమాదం వల్ల కందుకూరులో టీడీపీ క్రేజ్ తగ్గుతుందని అందరూ భావించినా.. వారికి మాత్రం ఎలాంటి నష్టం జరగలేదని అంటున్నారు. కందుకురూ వైసీపీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఈసారి అంత టఫ్ ఫైట్ ఇచ్చేలా లేరు. ప్రస్తుతం పార్టీ ఆయనకు ఇంకా టికెట్ ఖరారు చేయలేదు. ఇటీవల అధిష్టానంతో మానుగుంటకు వ్యవహారం చెడిందనే వార్తలు కూడా వినపడుతున్నాయి. టీడీపీ, జనసేన నేతల్ని ఘాటుగా విమర్శించాలని ఐప్యాక్ టీమ్ ఎమ్మెల్యేకి సూచించడంతో రాజకీయ కలకలం రేగింది. పక్క పార్టీలవారిని తిట్టి టికెట్ దక్కించుకోవాల్సిన అవసరం తనకు లేదంటున్నారు మానుగుంట. ఈ దశలో అసలాయనకు వైసీపీ అధిష్టానం టికెట్ ఇస్తుందో లేదో కూడా తెలియదు. ఇప్పటి వరకు ఇంటూరు నాగేశ్వరరావు టీడీపీ ఇన్ చార్జ్ గా ఉన్నారు. అదే నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున పోరాటాలు చేసిన ఉన్నం నళినీ దేవి సడన్ గా టీడీపీలోకి వస్తుండటంతో పరిస్థితులు మారిపోయాయి. మహిళ కావడంతో ఆమెకు అక్కడ టీడీపీ టికెట్ దక్కే ఛాన్స్ లు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. ఆ హామీతోనే ఆమె టీడీపీలోకి వస్తున్నారనే ప్రచారం కూడా ఉంది. ఉన్నం నళినీ దేవి కందుకూరు నియోజకవర్గ అభివృద్ధిపై ముందు నుంచీ ఫోకస్ తో ఉన్నారని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి స్థానికంగా పట్టుందని అంటున్నారు. స్థానికంగా ఆటల పోటీలు నిర్వహించి క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ లు అందిస్తుంటారామె. బీజేపీ తరపున వివిధ కార్యక్రమాల్లో కూడా ఆమె చురుగ్గా పాల్గొన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరితో కూడా ఆమెకు సత్సంబంధాలున్నాయి. బీజేపీలో కూడా ఆమె చురుగ్గా ఎదుగుతున్నారు. అయితే ఆమె సడన్ గా టీడీపీ స్టాండ్ తీసుకోవడం విశేషం. టీడీపీలో స్థానిక నేతలు కూడా ఆమె రాకను స్వాగతిస్తున్నారు. అయితే ఇంటూరి నాగేశ్వరరావు వర్గం మాత్రం ఆమెతో పోటీ తప్పదని ఫిక్స్ అయింది. మరి కందుకూరు టికెట్ పై చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

## భీమేశ్వరస్వామి అలయ నిర్మాణానికి వితరణ
## అభినందనీయం: అభివృద్ధి కమిటి చైర్మన్ చంద్రాల

గుడివాడ : స్థానిక బంటుమిల్లి రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీభీమేశ్వరస్వామి అలయ అభివృద్ధి పనులకు రజగోపురం నిర్మాణం కోసం శనివారం మోహనలాల్ రాజేంద్రకుమార్ తన తల్లి శాంతిదేవి జ్ఞాపకార్థం రూ. 25వేల 116లు అందజేయడం అభినందనీయమాని అలయ అభివృద్ధి కమిటి చైర్మన్ చంద్రరాల హరిరాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో అలయ ఇఓ షణ్ముగం నటరాజన్, కమిటి సభ్యులు తుంపూడి నాగవెంకటసాంబశివరావు, జోగా సూర్యప్రకాశరావు, రావులకొల్లు సుబ్రహ్మణ్యేశ్వరరావు, జ్యోతుల శ్రీనివాసరావు, పోకూరి లక్ష్మీవెంకటసుబ్రహ్మణ్యం, రాజనాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

